www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
05 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:327

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## గురువుల పాత్ర వెలకట్టలేనిది

**- ఉపాధ్యాయులందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ విషెస్**



**హైదరాబాద్,విశాలభారతి:** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో క్రమ శిక్షణ, జ్ఞానం పెంపొందించి, లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కలిగించి, కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి సమర్థమైన కార్యాచరణ అమలు చేస్తోందని చెప్పారు. గురుకుల విద్యలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.



# వర్ష బీభత్సం

## రాష్ట్ర వ్యాప్తంగా పొంగిపొర్లుతున్న వాగులు

### పొంగిపొర్లుతున్న పూలాంగ్ వాగు
### హైదరాబాద్ లో మహిళ గల్లంతు
### గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు ఎక్కడికక్కడ వాగులు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు అలుగులు దాటి పారుతున్నాయి. నిజామాబాద్ నగరానికి సమీపంలో పూలాంగ్ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షం నేపథ్యంలో జిల్లాలోని పలు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. జిల్లాలోని ధార్పల్లి వద్ద రెండు వాగులు ఉప్పొంగి రోడ్లపైనుంచి ప్రవహిస్తున్నాయి. వెంగల్పడ్ వద్ద బ్రిడ్జ్ పైనుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇందల్ వాయి పెద్ద చెరువుకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. లో గంగమ్మ గుడి. శివాలయంలోకి నీరు చేరుకుంది. పదిహేనేళ్ల తర్వాత ఇందల్ వాయి చెరువుకి ఆ స్థాయిలో నీళ్లు వచ్చాయని అంటున్నారు స్థానికులు. గన్నారం చిన్నవాగు ఉదృతంగా ప్రవహించడంతో చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.
జగిత్యాల జిల్లాలో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. హైదరాబాద్ లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు

..మిగతా |2| లో



# అభ్యర్థులను వడబోస్తాం

## క్రిమినల్ కేసులుంటే నో టికెట్స్.. బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

విశాలభారతి, హైదరాబాద్: బీజేపీ నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించింది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఇందు కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. సోమవారం (సెప్టెంబర్ 4) నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఆశావహ అభ్యర్థుల నుంచి ఎన్నికల్లో సీటు కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. పార్టీ చరిత్రలోనే బీజేపీ పార్టీలో తొలిసారి అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ విజయాన్ని అడ్డుకుని, తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేయాలని కమలనాథులు యోచిస్తున్నారు.

**అలా చేస్తే అభ్యర్థుల అప్లికేషన్స్ రిజెక్ట్ - కిషన్ రెడ్డి వార్నింగ్**

కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెళ్లి నియోజకవర్గంలో పని చేసుకోవాలని సూచించారు. అలా కాదని దరఖాస్తు చేసుకొని ఎవరైనా అభ్యర్థులు మీడియాతో మాట్లాడితే వారి అప్లికేషన్స్ పక్కన పెట్టాలని ఆదేశించారు. ఎన్నికల్లో బీజేపీ విజయంపై ఫోకస్ చేయాలని, అభ్యర్థుల ఎంపికను అధిష్టానం చూసుకుంటుందన్నారు. పార్టీ గెలుపు కోసం ఆలోచించాలని, ఇతర విషయాలను

..మిగతా |2| లో

# ఖర్గే హైదరాబాద్ వ్యక్తే..

## ఆయన కుటుంబం రజాకార్ల చేతిలో చనిపోయింది

- సీడబ్ల్యూసీ మీటింగ్ లో కీలక నిర్ణయాలు
- తెలంగాణ గడ్డమీదే 'ఇండియా' కూటమి గెలుపు వ్యూహం
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**విశాలభారతి, హైదరాబాద్:** ఖర్గే హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన వ్యక్తేనని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులు

..మిగతా |2| లో



# ఎద్దు మీద వాన పడ్డట్టుంది బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన

## 9 ఏళ్లలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటీ అమలు చేయలే

### ప్రజలను మభ్యపెట్టి మళ్లా ఓట్లు దండుకునేందుకే కొత్త తాయిలాలు
### టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ధ్వజం

**హైదరాబాద్, విశాల భారతి :**

నేడు ఎద్దు, గేదే, మీదా వాన పడ్డట్లు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీరు అధ్వాన్నంగా ఉందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు దాటినా ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద ఆపార్టీ నాయకులు మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజలకు వాగ్దానం చేసిన హామీలను మర్చిపోయి మొద్దు నిద్రలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే తెలుగుదేశం పార్టీ మహా ధర్నా ను చేపట్టిందన్నారు. "రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు,వైపాల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. గతంలో మీడియా టిడిపి, కాంగ్రెస్ పాలన చూసిందని.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఎవరైనా నాయకులపై, కార్యకర్తలపై మీడియాలో అవినీతి, ఇతర వ్యతిరేక వార్తలు వచ్చిన వెంటనే విచారణ కమిటీ వేసి నివేదిక ఆధారంగా భాద్యులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు ఉండేవన్నారు. నేడు బీఆర్ ఎస్ పాలనలో అడ్డగోలుగా వ్యవహారాలు అధికారం ఉన్నవారిదే రాజ్యం నడుస్తుందని

..మిగతా |2| లో

# డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించండి

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం
- గెజిట్ ప్రకటించాలని సూచన
- హైకోర్టు తీర్పు కాపీని జతపరిచిన ఈసీ

**హైదరాబాద్,విశాలభారతి:**

గద్వాల్ నియోజకవర్గం నుంచి డీకే అరుణ ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా గుర్తించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సీఈసీ లేఖ రాసింది. హైకోర్టు ఉత్తర్వులను పాటించి తక్షణమే.. డీకే అరుణను ఎమ్మెల్యేగా నోటిఫై చేస్తూ గెజిట్ ప్రకటించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. లేఖతో పాటు హైకోర్టు

..మిగతా |2| లో





# ఎన్ని కేసులను పెట్టిన ఎదుర్కుంటా...

## తమిళనాడు మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

### ప్రజలను తప్పుదోవ పట్టించడానికే రాద్ధాంతం చేస్తున్నారన్న ఉదయనిధి
### ఇండియా కూటమిపై బీజేపీ విమర్శలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలతో దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతోంది. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని.. కేవలం దానిని వ్యతిరేకించడమే కాదని.. పూర్తిగా తొలగించాలని ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై బీజేపీ చేస్తున్న విమర్శలకు ఉదయనిధి స్పందించారు. బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, ఎటువంటి కేసులను ఎదుర్కోడానికైనా సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు. ఉదయనిధి మీడియాతో మాట్లాడుతూ.. 'నాపై ఎటువంటి కేసులను పెట్టిన ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నాను.. ప్రతిపక్ష కూటమి 'ఇండియా'ను చూసి బీజేపీ భయపడుతోంది.. సమస్యలపై ప్రజలను తప్పుదోవ పట్టించడానికే రాద్ధాంతం చేస్తున్నారు.. దేవుడు ఒక్కడనేది డీఎంకే విధానం.. తాను కేవలం సనాతన ధర్మాన్ని విమర్శించాను.. నా వ్యాఖ్యలను వక్రీకరించి బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోంది' అని అన్నారు. 'నేను సనాతన ధర్మాన్ని మాత్రమే విమర్శించాను.. సనాతన ధర్మాన్ని నిర్మూలించమని మళ్లీ చెబుతున్నాను. పదే పదే ఇదే చెబుతాను. నేను మారణహోమానికి ఆజ్యం

..మిగతా |2| లో



## 'జమిలి' ఇప్పుడొడిసే ముచ్చటేనా?

- మోదీ ప్రభుత్వం వడివడిగా అడుగులు
- పార్లమెంట్ అత్యవసర భేటీతో ప్రాధాన్యం
- మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీ ముందడుగు
- 'జమిలీ' కమిటీపై న్యాయశాఖ నోటిఫికేషన్ రిలీజ్
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న 'ఇండియా' పక్షాలు
- రాజకీయ ఏకాభిప్రాయ సాధ్యంపై అనుమానాలు
- 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాలి
- సవరణలకు పార్లమెంటు ఆమోద ముద్ర వేయాలి
- అంత ఈజీ కాదంటున్న రాజకీయ విశ్లేషకులు

పాలిట్రిక్స్ 3లో

# వర్షం బీభత్సం

మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. హైదరాబాద్ గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. హుస్సేన్ సాగర్ నాలాలో ఓ మహిళ గల్లంతయింది. ఆమె జాడ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గాంధీ నగర్ ఎస్‌బీఐ కాలనీలోని దామోదరం సంజీవయ్య నగర్ లో హుస్సేన్ సాగర్ నాలా ఒడ్డున చిన్న ఇంట్లో లక్ష్మి అనే మహిళ నివశిస్తోంది. ముగ్గురు కుమార్తెలకు వివాహం కాగా ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఇటీవలే ఇంటి వెనుకవైపు గోడ కూలిపోగా ప్రహరీలేక ఇబ్బందులు పడుతోంది లక్ష్మి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నాలాలో నీరుఉధృతంగా ప్రవహిస్తుండటంతో వంట చేసుకునే సమయంలో ఆమె పొరపాటున నాలాలో పడిపోయింది. ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయింది. ఆమెకోసం మూడు డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. నాలా రూట్ మ్యాప్ చూస్తూ గాలిస్తున్నాయి.

# ఎన్ని కేసులను పెట్టిన ఎదుర్కొంటా...

మొదటిపేజీ తరువాయి

పోశానని చిన్నపిల్లల్లా మాట్లాడుతున్నారు.. మరికొందరు ద్రవిడాన్ని రద్దు చేయాలని అంటున్నారు. అంటే డీఎంకే వాళ్లను చంపాలా?' అని ఉదయనిధి ప్రశ్నించారు. 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అని ప్రధాని మోదీ చెప్పినప్పుడు కాంగ్రెస్ వాళ్లను చంపాలా? సనాతన అంటే ఏమిటి? సనాతన అంటే ఏదీ మారకూడదు.. అన్నీ శాశ్వతం. కానీ ద్రవిడ మోడల్ మార్పు కోసం పిలుపునిస్తుంది.. అందరూ సమానంగా ఉండాలి. నా ప్రకటనను వక్రీకరించి తప్పుడు వార్తలను ప్రచారం చేయడం బీజేపీకి మామూలే' అని ధ్వజమెత్తారు.

**ఇండియా కూటమిపై బీజేపీ విమర్శలు**

ఉదయనిధి వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌లు విరుచుకుపడ్డారు. విద్వేషాన్ని వ్యాపింపజేస్తోందని, వచ్చే ఎన్నికల్లో హిందూ వ్యతిరేక వ్యూహాన్ని ఇండియా అనుసరించబోతుందా? అని ఉదయనిధి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై జేపీ నడ్డా పరోక్షంగా దాడి చేశారు. 'గత రెండు రోజులుగా ఇండియా కూటమి 'సనాతన ధర్మాన్ని' అవమానిస్తోంది. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే డీఎంకే, కాంగ్రెస్ నేతలు 'సనాతన ధర్మాన్ని' అంతం చేయాలని మాట్లాడుతున్నారు. మన 'సనాతన ధర్మాన్ని' అవమానించడం ఇదే మొదటిసారి కాదు' అని అమిత్ షా మండిపడ్డారు.

# డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించండి

మొదటిపేజీ తరువాయి

తీర్పు కాపీని జతపరిచింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని.. ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన డీకే అరుణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. కృష్ణమోహన్ రెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని నిర్ధారణ కావడంతో ఆయనపై అనర్హత వేటు వేసి.. డీకే అరుణను ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. కృష్ణమోహన్ రెడ్డికి మూడు లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో 50 వేల రూపాయలు డీకే అరుణకు ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే.. డీకే అరుణ కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిపోయారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానం నుంచి బీజేపీ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీజేపీ నేతగానే కొనసాగుతున్నారు. ఈసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేగా గుర్తిస్తే.. ఆమె కాంగ్రెస్ ఎమ్మెల్యేగా రికార్డుల్లోకి ఎక్కుతారు. హైకోర్టు తీర్పును అమలు చేయాలని డీకే అరుణ ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీని, స్పీకర్ ను కలిసే ప్రయత్నం చేశారు. కానీ, వారు అందుబాటులోకి రాకపోవడంతో అసెంబ్లీ కార్యదర్శి ఆఫీసులో తీర్పు పత్రాలు సమర్పించారు.

# ఖర్గే హైదరాబాద్ వ్యక్తే..

మొదటిపేజీ తరువాయి

రజాకార్ల చేతిలో చనిపోయారన్నారు. హైదరాబాద్ లో సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ లోనే సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించాలని తామే లేఖ రాశామని గుర్తు చేశారు. సీడబ్ల్యూసీ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలతోపాటూ.. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల్లో ఇండియా కూటమి వ్యూహాలపై కూడా చర్చిస్తారని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ పై ఏఐసీసీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. సీడబ్ల్యూసీ సమావేశాలు హైదరాబాద్ లో నిర్వహించేందుకు ఒప్పుకున్న కాంగ్రెస్ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అనేక అంశాలపై సీడబ్ల్యూసీ సమావేశాల్లో చర్చ జరుగుతుంది. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జాతీయ రాజకీయాల చర్చకు సీడబ్ల్యూసీ సమావేశం వేదిక కానున్నదని చెప్పారు.

సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఐదు రాష్ట్రాల ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు, పొత్తులు,వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నిర్ణయాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ నాయకులమంతా కలిసి సీడబ్ల్యూసీ సమావేశాలను విజయవంతం చేస్తామన్నారు. ఇండియా కూటమి గెలవడానికి వ్యూహం తెలంగాణలో రూపొందుతుందన్నారు.



# జమిలి ఎన్నికల పేరుతో కేంద్రం డ్రామా

- బఎన్ని జిమ్మిక్కులు చేసినా మేమే గెలుస్తాం
- రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ దే అధికారం
- మంత్రి హరీశ్‌రావు

**పాలకుర్తి,విశాలభారతి:** ఓటమి భయంతోనే బీజేపీ జమిలి ఎన్నికలకు సిద్ధమైందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో కేంద్రం కొత్త డ్రామాకు తెరలేపిందని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. జమిలి కమిటీలో దక్షిణ భారత్‌కు అవకాశమే ఇవ్వలేదని, దక్షిణ భారత్ పట్ల బీజేపీ వివక్ష చూపుతోందని విమర్శించారు. బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. రాష్ట్రంలో బీఆరర్ఎస్‌దే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మూడోసారి గెలిస్తేనే అభివృద్ధి పరంపర కొనసాగుతుందని అన్నారు. పొరపాటున ఏ పార్టీకి ఓటు వేస్తే 24 గంవటల ఉచిత కరెంట్ కట్ అవుతుందని హరీష్‌రావు తెలిపారు. కొంతమంది డిక్లరేషన్ పేరుతో డ్రామాలు మొదలు పెట్టారని.. బీఆర్ ఎస్ ను మూడోసారి గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని హరీష్ రావు అన్నారు. చెల్లని రూపాయికి గీతల ఎక్కువ అన్నట్లు.. చేతగాని పార్టీలకు మాటలెక్కువ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. మేం అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం. ప్రతిపక్షాలు అబద్ధాలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో భారాస కీలక పాత్ర పోషిస్తుందని, జమిలి వచ్చినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలుపు బీఆర్ఎస్ దేనని అన్నారు.

# మంత్రి చీకటి దందాను అడ్డుకున్నందుకే

- జానయ్య పై అక్రమ కేసులు
- బీఎస్పీ స్టేట్ చీఫ్ డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
- జానయ్య హత్యకు మంత్రి కుట్ర పన్నారని ఆరోపణ
- ప్రతిపక్ష నేతల మొబైల్ ఫోన్లు ట్యాప్ చేస్తున్న ప్రభుత్వం
- బఇంటలిజెన్స్ వ్యవస్థను స్వార్థం కోసం వాడుకుంటున్న కేసీఆర్
- త్వరలోనే బీఎస్పీ అభ్యర్థుల తొలి జాబితా



**విశాల భారతి :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి చీకటి దందాను అడ్డుకున్నందుకే ఉమ్మడి నల్లగొండ జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ (డీసీఎంఎస్), బీసీ నేత వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి ప్రోద్బలం,ఒత్తిడితోనే వట్టే జానయ్య యాదవ్ పై నిరాధారంగా పోలీసులు అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. సూర్యాపేటలో అన్ని పోలీసు స్టేషన్లలో ఏకకాలంలో కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించాలనే కుట్రతోనే మంత్రి తన అనుచరులను ఉసుగోల్పుతున్నారని అన్నారు. బీసీ నాయకుని పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు హేయమైన చర్యగా అభివర్ణించారు.వట్టే జానయ్య యాదవ్ పై పోలీసులు అక్రమ కేసులను బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జానయ్యకు మంత్రి జగదీష్ రెడ్డి నుండి ప్రాణహాని ఉందని,తక్షణమే ఆయనకు పోలీసులు రక్షణ కల్పించాలన్నారు.తెలంగాణ మలి దశ ఉద్యమకారిణి బెల్లి లలితను కిరాయి హంతకులతో అంతమొందించినట్లే జానయ్యకు చంపేందుకు మంత్రి కుట్ర పన్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో బీసీ నాయకులపై దాడులు పెరిగాయన్నారు.బీఅర్ఎస్ పార్టీలో జెండాలు మోసే బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ నాయకులు తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ పై తిరుగుబాటు చేసి,తమ పదవులకు రాజీనామా చేసి బీఎస్పీలో చేరాలన్నారు.రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీశ్ రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. పోలీసులు కేవలం ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటలిజెన్స్ వ్యవస్థను తన స్వార్ధం కోసం వాడుకుంటున్నారన్నారని ఆరోపించారు.ఇంటలిజెన్స్ అధికారులు కేసీఆర్ ఇంటికి మాత్రమే ఇంటలిజెన్స్ చేస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష నేతల మొబైల్ ఫోన్లు ప్రభుత్వం ట్యాప్ చేస్తుందన్న ఆయన ప్రతిపక్ష నేతల మొబైల్ ఫోన్లు ట్యాప్ చేసినందుకే పోలీసు అధికారి దుగ్యాల ప్రణీత్ రావు కు ప్రమోషన్ ఇచ్చారని అన్నారు.తక్షణమే దుగ్యాల ప్రణీత్ రావు ప్రమోషన్ పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డికి కీలక పదవి

- కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లో చోటు
- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నేతృత్వంలో కమిటీ



**విశాలభారతి,న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరో కీలక పదవి దక్కింది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీలో ఆయనకు స్థానం దక్కింది. త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ మరో కీలక కమిటీని ప్రకటించింది. ఇటీవల 84మందితో సీడబ్ల్యూసీని ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మొత్తం 16 మంది ఉండగా.. తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి చోటు కల్పించారు. ఈ కమిటీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వాళ్లు పార్టీ వీడినా నష్టమేం లేదు'

- అభివృద్ధి మంత్రంతోనే ఎన్నికలకు వెళ్తాం
- తుమ్మల, పొంగులేటి శిఖండి రాజకీయాలు
- మంత్రి పువ్వాడ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లా ప్రత్యేకమైంది. గత కొన్ని రోజులుగా రాజకీయం అంతా ఖమ్మం చుట్టే తిరుగుతున్నది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్టీపీ దాదాపు అన్ని పార్టీలు ఖమ్మంపై ఫోకస్ పెట్టాయి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మరిన తర్వాత కూడా ఇంకా ఖమ్మంలో రాజకీయం సెగలు కక్కుతూనే ఉన్నది. ఇప్పుడు తుమ్మల నాగేశ్వర రావు కేంద్రంగా జరుగుతున్నది. పాలేరు టికెట్ ఆశించి భంగపడ్డ తుమ్మల పార్టీ మారే ఆలోచనలు చేస్తున్నారు. పుంజుకుంటున్న కాంగ్రెస్ వెంటనే ఆయనను పార్టీలోకి తీసుకువచ్చే పనిలో పడింది. వరుసగా కాంగ్రెస్ నేతలు ఆయనతో భేటీ అయ్యారు. పార్టీలోకి ఆహ్వానించారు. దాదాపు ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరడం ఖరారైపోయింది. ఈ నేపథ్యంలో ఖమ్మం నుంచి మంత్రిగా పని చేస్తున్న పువ్వాడ అజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొంతమంది బీఆర్ఎస్ పార్టీని వీడినంత మాత్రానా పెద్దగా నష్టమేమీ ఉండదని తుమ్మలను పరోక్షంగా పేర్కొంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు. తమ బలం సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఆయన నాయకత్వంలోనే ముందుకు సాగుతామని పేర్కొన్నారు. తాము రాష్ట్రంలో అభివృద్ధి చేశామని, ఆ అభివృద్ధి ఆధారంగా ఎన్నికల్లోకి వెళ్లుతామని చెప్పారు. అభివృద్ధి మంత్రంతోనే ఎన్నికలకు వెళ్లుతామని పేర్కొన్నారు.

# అభ్యర్థులను వడబోస్తాం

మొదటిపేజీ తరువాయి

పట్టించుకోకూడదని దరఖాస్తు చేసుకునే నేతలకు కిషన్ రెడ్డి సూచించారు. బీజేపీ టికెట్ ఆశించే నేతలు ప్రస్తుతం పార్టీలో ఏదైనా పదవిలో కొనసాగుతున్నారో తెలపాలి. వారి వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్ల సమాచారం కూడా అప్లికేషన్ లో నింపాలి. దరఖాస్తు ప్రత్యేక ఫారంను మొత్తం 4 విభాగాలుగా రూపొందించారు. తొలి విభాగంలో నాయకుల బయోడేటా, వారి రాజకీయ కార్యక్రమాలను వెల్లడించాలి. ఇక రెండో విభాగంలో గతంలో ఎన్నికల్లో పోటీ చేశారా, చేస్తే ఫలితాల వివరాలను తెలపాలి. మూడో విభాగంలో ప్రస్తుతం పార్టీలో నిర్వహిస్తున్న బాధ్యతల వివరాలు అందించాలి. చివరిదైన నాలుగో విభాగంలో నాయకులపై నమోదైన క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలు, జైలుకు వెళ్లినా, ఏదైనా శిక్ష ఎదుర్కొన్నా ఆ కేసులు వివరంగా పొందుపరచాలని సూచించారు. టిక్కెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా, రాష్ట్ర, కేంద్ర పార్టీ స్థాయిలో మూడు దశలో వడపోత చేపట్టనున్నారు. నియోజకవర్గాలవారీగా వచ్చిన అప్లికేషన్లను రాష్ట్ర నేతలు పరిశీలిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా సీనియర్ నేతలతో కమిటీ ఉంటుంది. ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురు పేర్లను ఫైనల్ చేసి హైకమాండ్ కు పంపించనున్నారని తెలుస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి పోటీ అధికంగా ఉంటుందని నేతలు భావిస్తున్నారు

**గోషామహల్ లో పర్యటించిన కిషన్ రెడ్డి**

మేరీ మాటీ.. మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. గోషామహల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఇంటింట తిరిగి మట్టి సేకరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ డా.లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. గోషామహల్ ట్రాఫిక్ కార్యాలయం సమీపంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు నాటారు. అనంతరం దేశంకోసం జీవితాల్ని త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేస్తూ వారి నుంచి స్ఫూర్తి పొందుతూ స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడినుంచి.. ఇంటింటికీ తిరుగుతూ మట్టిని సేకరిస్తూ గోషామహల్ లోని ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు వందేమాతరం రామచందర్ రావు నివాసం వరకు ఈ మట్టి సేకరణ కార్యక్రమం కొనసాగింది. వందేమాతరం రామచందర్ రావు నివాసం దగ్గర వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబసభ్యుల్ని సన్మానించారు. రామచందర్ రావు గారి త్యాగాన్ని వారి స్ఫూర్తిని పోరాటాన్ని వారి సేవల్ని కిషన్ రెడ్డి గారు గుర్తుచేసుకున్నారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా.. మనం గతేడాది, ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని మీ అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించుకున్నాం. కులామతాలతో సంభంధం లేకుండా దేశ సమగ్రతను చాటుతూ యావత్ దేశం జరుపుకుంది. దీంట్లో భాగంగానే.. ఈసారి 'మేరీ మాటీ మేరా దేశ్' కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. మనం పుట్టిన నేల.. మనల్ని కన్న దేశం పట్ల గౌరవభావాన్ని చాటుకోవడంతోపాటుగా.. ఈ మట్టి మీద పుట్టి (మన ప్రాంతంలో జన్మించి).. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం, తర్వాత రజాకార్లతో పోరాటంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ సరిహద్దులు కాపాడంటలో అమరులైన సైనికులు వారి కుటుంబాలను, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలు చేసిన వివిధ సాయుధ బలగాలకు చెందిన వారిని, వారి కుటుంబాలను గుర్తుచేసుకుని వారి త్యాగాలను స్మరించుకుని మన మట్టి గొప్పదనాన్ని చాటుకోవడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం భవిష్యత్ తరాలకు చాటి చెప్పేదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# ఎద్దు మీద వాన పడ్డట్టుంది బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన

మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు. తొమ్మిదిన్నర సంవత్సరాలగా కట్టని డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇప్పుడు కట్టిస్తానని చెప్పడం , నాడు లక్షల్లో కడతామని చెప్పి.. కనీసం వేలల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదని విమర్శించారు. బీద ప్రజల కోసం కట్టిన ఇళ్లను 9 ఏళ్లుగా పంచకుండా అవి దెబ్బతిన్నాకా ఎన్నికలకు రెండు నెలల ముందు ఇండ్లు పంపిణీ చేయడం ప్రజలను ఓట్ల కోసం మరో సారి మభ్య పెట్టేందుకేనని జ్ఞానేశ్వర్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఎక్కడ కూడా ఏమీ చేయలేదని, ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను 5 ఏళ్ళల్లో అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయాలన్నారు. కానీ బీఆర్ ఎస్ ప్రభుత్వం హామీలను ఏవీ పక్కాగా నెరవేర్చలేదని విమర్శించారు. ధరణి పోర్టల్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని భూ సమస్యలపై లక్షల దరఖాస్తులు వచ్చినా ఎమ్మార్వో , ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయల్లో అవి పరిష్కారం కావట్లేదని, దీంతో రైతులు అరిగోస పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఉన్న లక్షల ఎకరాల్లో ఉన్న పట్ట భూములను కూడా అడ్డగోలుగా ప్రభుత్వ భూములుగా రాస్తున్నారని కాసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడానికి ప్రభుత్వం ఎందుకు?.. ప్రజల అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూములను అమ్మడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆరేడు లక్షల కోట్ల అప్పులే కారణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం, ఎమ్మెల్యేలకు జీతాలు ఇవ్వడానికి ఎక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయానీ ప్రశ్నించారు. ఎక్కడ చూసినా అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేస్తున్నారని.. కానీ రాష్ట్ర బడ్జెట్ జీరో అని ఎద్దేవా చేశారు. ఎప్పుడు ఓట్లు వచ్చిన ప్రజలు టిడిపికి ఓట్లు వేస్తారని, ఈసారి తెలుగుదేశంకు అండగా నిలబడాలని వారు నిర్ణయం తీసుకున్నారని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్లో ఉన్నవారు అంత టీడీపి వారేనని.. ఆ పార్టీకి సొంత కేడర్ లేదన్నారు. నాటి నుండి టీడీపి చెప్పింది చేస్తుందని.. ఎన్టీఆర్ హయాంలో బీదలకు పక్కా ఇళ్ళు, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం, సబ్సిడీ విద్యుత్, మహిళలకు ఆస్తి హక్కు, గురుకుల పాఠశాలలు, ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక వనరులు పెంచింది తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడేనని, మున్సిపాలిటీల్లో మిగులు బడ్జెట్ ఉండేలా ప్రణాళికలు రూపొందించిన ఘనత ఆయనదేనన్నారు. నేడు రాష్ట్రాన్ని జీరో బడ్జెట్గా చేశారు.. అందుకే ప్రజలు బిఆర్ఎస్ కు సున్నం పెట్టి, టిడిపి కి ఓట్లు వేస్తారని కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.

**తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..**

టీడీపి ఎప్పుడు అధికారంలో ఉన్న లేకున్న ప్రజల కోసం పోరాడుతోందనీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది అన్నారు. టిడిపి నాయకుల పార్టీ కాదు, కార్యకర్తల పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి, పథకాల ఇచ్చి నెరవేర్చడం లేదు అన్నారు.రాష్ట్ర ఖజానాకు 40 శాతం బడ్జెట్ వస్తుంది అంటే..టీడీపి హయాంలో మిగులు బడ్జెట్ 15 వేల కోట్ల ఉండే.. ఉద్యమంలో పనిచేసిన వారికి ,రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కోసం ఉండేలా బడ్జెట్ ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... బడుగు బహీనవర్గాలకు కోసం పుట్టిన పార్టీ టిడిపి అన్నారు.ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీద కుటుంబలకు వ్యతిరేక పార్టీ అన్నారు. నీళ్ళు, నిధులు,నియామకాలు ఎక్కడ..? అని ప్రశ్నించారు. 1995 ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పాలనలో చంద్ర బాబు నాయుడు హయాంలో..సంవత్సరానికి ఒక డిఎస్సీ వేషే వారన్నారు. ఈ ప్రభుత్వంలో హామీలు అమలు కాలేదు అందుకు వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ను కెసిఆర్ ను గద్దె దించాలి..119 స్థానాల్లో టిడిపి ని గెలిపించాలన్నారు.

**జాతీయ అధికార ప్రతినిధి టి.జ్యోత్స్న మాట్లాడుతూ..**

పిట్ట కథలు చెప్పిన కెసీఆర్.. 2019 లో రిటర్న్ గిఫ్ట ఇస్తాం అన్నాం ఖచ్చితంగా ఇచ్చి తీరుతాం అన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదిగడం ఖాయం,, 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు..మహిళా యూనివర్సిటీ, నీళ్ళు ,నియామకాలు ఎక్కడ అన్నారు. అత్యంత మోసకారి కెసిఆర్ ఆయన్ని గద్దె దింపాలనీ, హైదరాబాద్ ని అభివృద్ధి చేసింది టిడిపి అన్నారు. నేడు ఒక్క వర్షం కారణంగా ప్రభుత్వ విషయం అంత తెలుస్తుంది అన్నారు.

**సైకిల్ కి ఓటు వేసి కెసిఆర్ ను గద్దె దించాలన్నారు.**

మహా ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, జాతీయ కార్యదర్శి కాసాని విరేష్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన, సామా భూపాల్ రెడ్డి ,మూర్తి, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య,గంగాధర్ రావు, ముప్పిడి గోపాల్ ,ఆరీఫ్,జివిజి నాయుడు ,బండారు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధులు సూర్యదేవర లత, రామేశ్వర రావు, శ్రీనివాస్ నాయుడు, బిల్డర్ ప్రవీణ్, ఎస్వీ కృష్ణ ప్రసాద్, అనూప్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శులు యం.బిక్షపతి ముదిరాజ్ ,సంధ్య పోగు రాజశేఖర్ ,పుట్టి రాజు,రవీంద్రా చారి, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా, నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేకర్ రెడ్డి, మల్కాజి గిరి పార్లమెంట్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ,మహాబ్ బాద్ పార్లమెంట్ అధ్యక్షుడు రామచంద్ర, మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు రమేష్, వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు రామనాధం, అదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆనంద్,కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలుగు మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పతి సతీష్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొలంపల్లి అశోక్, తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయరామ్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, సాంస్కృతిక కార్యక్రమాలు సారథి చంద్ర హాస్, టిఎన్టీయూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కే బోస్, మైనార్టీ అధ్యక్షుడు హాబిబ్, ఐటీడీపి అధ్యక్షులు హరి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పాలిట్రిక్స్



# కవర్లో క్యాండిడేట్స్!

## 30 కి పైగా నియోజకవర్గాల్లో కమిటీ ఏకాభిప్రాయం

## నేటి నుంచి పీఈసీ మెంబర్లతో స్క్రీనింగ్ కమిటీ మీటింగ్స్

## కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో ప్రదేశ్ ఎన్నికల కమిటీ బిజీ

## సీల్డ్‌కవర్‌లో సభ్యుల అభిప్రాయాలు సూచనలు సమర్పణ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రానున్న ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కాంగ్రెస్ ముమ్మరం చేసింది. పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ 119 నియోజకవర్గాలకు గాను దాఖలైన1006 దరఖాస్తుల వడపోత ప్రక్రియను చేపట్టింది. అందులో భాగంగా ఇప్పటికే టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశమైంది. నియోజకవర్గాల వారీగా దరఖాస్తులను పరిశీలించిన కమిటీ సభ్యులు 30కి పైగా నియోజకవర్గాల్లో ఒకే పేరు పై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏకాభిప్రాయానికి వచ్చిన వాటిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకుల పేర్లు ఉన్నట్లు సమాచారం.

అయితే గత సంప్రదాయానికి భిన్నంగా తమ ప్రాధాన్యాలు వాటికి కారణాలు, సూచనలు ప్రతి సభ్యుడు సీల్డ్ కవర్‌లో సమర్పించారు. కమిటీ సమావేశం ప్రారంభం కాగానే అందులోని 30 మంది సభ్యులకు నియోజకవర్గాల వారీగా 1006 మంది ఆశావహులు, పార్టీకి వారు చేసిన సేవలు, వారి రాజకీయ సామాజిక నేపథ్యం తదితర వివరాలను పంపిణీ చేశారు. ఆ వివరాల ఆధారంగా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రతి సభ్యుడు తొలి, మలి, మూడు కొన్ని సందర్భాల్లో నాలుగు ఐదో ప్రాధాన్యాలు నిర్వహించినట్లు తెలిసింది. ఆయా ఆశావహులకు ఆయా ప్రాధాన్యాలు ఎందుకు నిర్ణయించారో.. వివరణ, తగు సూచనలు పేర్కొన్నారు. 30 పైగా నియోజకవర్గాలకు సంబంధించి తొలి ప్రాధాన్యం నమోదులో మెజార్టీ సభ్యులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ సంప్రదింపులు జరిపి ఏకాభిప్రాయం వచ్చిన అభ్యర్థులతో ఈ నెల ఒకటి లేదా రెండో వారంలో ఫస్ట్ లిస్ట్ రిలీజ్‌చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. మెజారిటీ సభ్యులు ఏకాభిప్రాయం వెలిబుచ్చిన అభ్యర్థుల్లో సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నట్లు చెబుతున్నారు. ఉదాహరణకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డి టికెట్‌కోసం దరఖాస్తు చేసుకోలేదు. అయితే ఆ నియోజకవర్గం నుంచి జానారెడ్డి అభ్యర్థి అయితేనే బాగుంటుందంటూ మెజార్టీ సభ్యుల అభిప్రాయాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గానికి ఒకటి నాలుగు వరకు పేర్లు రేసులో మిగలనున్నాయి.

**నేటినుంచి సీలింగ్ కమిటీ కసరత్తు**

మురళీధరన్ చైర్మన్‌గా, జిగ్నేశ్ మేవానీ, సిద్ధిఖీ సభ్యులుగా ఏర్పాటైన స్క్రీనింగ్ కమిటీ సోమవారం నుంచి మూడు రోజుల పాటు ప్రదేశ్ఎన్నికల కమిటీ సభ్యులతో ముఖాముఖి సమావేశం కానున్నారు. ఫీల్డ్ కవర్‌లో ఆయా సభ్యులు ఇచ్చిన ప్రాధాన్యాలు, సూచనలు ఆధారంగా వారు చర్చలు జరుపుతారు. అలాగే ఈనెల 5న డీసీసీ ప్రెసిడెంట్‌మాజీ ఎంపీలు , మాజీ మంత్రితో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాకూర్, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అఫీషియల్ సభ్యులు 6న సమావేశమై కమిటీ సభ్యులు స్వీకరించిన అభిప్రాయాలు సర్వేలు సామాజిక సమీకరణల ఆధారంగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనున్నారు. ఈ కసరత్తులోని ఏకాభిప్రాయం వచ్చిన పేర్లతో తొలి జాబితాను రూపొందించి ఆమోదం కోసం ఏఐసీసీ ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఏకాభిప్రాయం వీరికే..**

విశ్వసనీయ సమాచారం ప్రకారం ఏకాభిప్రాయం వచ్చిన పేర్లు.. రేవంత్ రెడ్డి( కొడంగల్), భట్టి విక్రమార్క (మధిర), ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, (హుజూర్‌నగర్) కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్లగొండ) , జగ్గారెడ్డి (సంగారెడ్డి), శ్రీధర్ బాబు (మంథని), సీతక్క (ములుగు) పోదెం వీరయ్య( భద్రాచలం) జీవన్ రెడ్డి (జగిత్యాల), కొక్కిర్యాల ప్రేమ్ సాగర్ రావు (మంచిర్యాల), సుదర్శన్ రెడ్డి (బోధన్), షబ్బీర్ అలీ (కామారెడ్డి), ఆది శ్రీనివాస్ (వేములవాడ), దామోదర రాజనర్సింహ( అందోల్), ఎ. చంద్రశేఖర్ (జహీరాబాద్), మల్‌రెడ్డి రంగారెడ్డి ( ఇబ్రహీంపట్నం), రామ్మోహన్ రెడ్డి (పరిగి), గడ్డం ప్రసాద్ కుమార్ (వికారాబాద్), ఫిరోజ్ ఖాన్ (నాంపల్లి), సంపత్ కుమార్ (అలంపూర్), వంశీచంద్‌రెడ్డి(కల్వకుర్తి), జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్), పద్మావతి రెడ్డి (కోదాడ), దొంతి మాధవరెడ్డి (నర్సంపేట్), కొండా సురేఖ (వరంగల్ ఈస్ట్), గండ్ర సత్యనారాయణ రావు ( భూపాల్ పల్లి) తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ సీక్రెట్ సర్వే!



## అభ్యర్థుల ప్రకటన తర్వాత గులాబీ బాస్ యూటర్న్!

### కాంగ్రెస్, బీజేపీ బలంగా ఉన్న సీట్లపై స్పెషల్ ఫోకస్

### వీధికెక్కుతున్న 'కారు' లీడర్ల పంచాయితీలు

### వారిని మార్చాల్సిందేనని హైకమాండ్‌కు వార్నింగ్ సైరన్లు

### సర్వే వార్తలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గుండెల్లో గుబులు

### ఆశావహులు, టికెట్‌రాని సిట్టింగుల్లో చిగురిస్తున్న ఆశలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 115 మంది అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ యూ టర్న్ తీసుకోనున్నారా? ఇప్పటికే సీట్లను ఖరారు చేసిన వారిలో కొందరిని మార్చే అవకాశం ఉందా? ఓటమి భయంతో కేసీఆర్ మరోసారి సీక్రెట్ సర్వే నిర్వహించారా? ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బలంగా ఉన్న 24 అసెంబ్లీ నియోజకవర్గాలపై కేసీఆర్ ప్రత్యేకంగా నిఘా పెట్టారా..? అన్న విషయాలపై పొలిటికల్ సర్కిల్‌లో చర్చ నడుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ అధినేత ప్రకటనలు కూడా ఇవి అక్షరాలా నిజమేనని చెబుతున్నాయి. మరోవైపు మంత్రి కేటీఆర్ బ్యాచ్ సీట్లను ఇస్తారా? లేదా ఇతర మార్గాలను చూసుకోవాలా? అనే సందేశాలను పంపుతూ పొలిటికల్‌హీట్ పెంచుతున్నారు.

**బెడిసి కొడుతున్న పెద్ద సారు వ్యూహాలు**

కాంగ్రెస్, బీజేపీలకు చెక్ పెట్టేందుకు బీఆర్ఎస్‌పెద్ద సారు ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి వ్యూహాత్మకంగా అడుగులేసిండు. కానీ అది రాను రాను బెడిసి కొడుతున్నట్లు కనిపిస్తోంది. జాబితా ప్రకటన రాగానే నియోజకవర్గాల్లో వర్గపోరులు వీధికెక్కాయి. సిట్టింగ్‌లు, టికెట్ ఆశించిన ఆశావాహుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గమనే పరిస్థితి ఉంది. మరోవైపు పార్టీలో కీలక నేతలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి లోనయ్యారు. వీరిలో కొందరు కాంగ్రెస్, బీజేపీల నేతలకు టచ్ లోకి పోయారు. తుమ్మల వంటి నేతలకు బాహటంగానే ఆహ్వానాలు అందుతున్నాయి. ఇక సీట్లు ఖరారు కాని సిట్టింగులు, ఆశావాహులు వరుసగా సమావేశాలు పెడుతూ కారు పార్టీకి అల్టీమేటం జారీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వారికి ఎందుకు టికెట్ ఇచ్చారని, ఆ అభ్యర్థులను మార్చాల్సిందేనని అధిష్టానానికే వార్నింగ్ సైరన్లు మోగిస్తున్నారు.

**చివరి నిమిషంలో ప్రకటన**

బీఆర్ఎస్ లోని సొంత పార్టీ నేతలు తిరుగుబాటు చేస్తుండటం, రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తుండటం, కాంగ్రెస్, బీజేపీ వైపు పలువురు అడుగులేస్తుండటం లాంటివి చూసి గులాబీ బాసుకు మైండ్ బ్లాక్ అయితుందట. దీంతో సీక్రెట్ సర్వే చేసి.. బీఫారాలను అందజేయాలని నిర్ణయించుకున్నారట. అయితే విశ్వసనీయవర్గాలు, బీఆర్ఎస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు కేసీఆర్ ప్రకటించిన జాబితాలోని సుమారు 20 మంది అభ్యర్థులకు ఉద్వాసన పలకడం ఖాయమట. అయితే, వారికి ఇప్పటికిప్పుడు టికెట్లు ఇవ్వమని చెప్పరట. అలా చేస్తే.. పక్క చూపులు చూస్తారని.. తద్వారా క్యాడర్ దెబ్బతింటుందనే ఉద్దేశంతో గులాబీ బాస్ ఉన్నారని తెలుస్తోంది. చివరి నిమిషంలో టికెట్ రాక తిరుగుబాటు చేసినా నష్టం అంతగా ఉండదని బీఆర్ఎస్ బాస్ భావిస్తున్నారట.

**అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత**

కేసీఆర్ రహస్య సర్వేలో కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ కుమ్ములాటలు, క్యాడర్ అసంతృప్తి, ఆయా అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కారణంగా ఓటమి భయం ఉందని తేలినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కోదాడ, ఇల్లందు, నాగార్జున సాగర్, ఉప్పల్, అసిఫాబాద్, మహబూబాబాద్, బెల్లంపల్లి, మంథని, కొత్తగూడెం, వరంగల్ ఈస్ట్, మల్కాజిగిరి, కల్వకుర్తి, పెద్దపల్లి, రామగుండం, కంటోన్మెంట్ , మానకొండూర్‌తో ఉమ్మడి ఖమ్మంలోని ఇంకొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత ఉందట. దీంతో ఈ స్థానాల్లో టికెట్లు దక్కించుకున్న నేతల్లో టెన్షన్ మొదలైంది. అయితే ఇప్పటికే ఆయా స్థానాల్లో ఎవరిని నియమిస్తే బాగుంటుందని కేటీఆర్ టీమ్ రంగంలోకి దిగిందట. పనిలో పనిగా తన అనునాయులలో కీలక వ్యక్తులను రంగంలోకి దించేందుకు మార్గాలు క్రియేట్ చేస్తున్నారని సమాచారం. తాజా వార్తల నేపథ్యంలో టికెట్లు ఆశించిన ఆశావహులు, సిట్టింగుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయట. వీటిల్లో వాస్తవం ఎంత ఉందో తెలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే

**ఎమ్మెల్యేల్లో గుబులు**

'ఈ జాబితాలోని 115 మంది అభ్యర్థులు ఫైనల్ కాదు.. ముందు మార్పులు, చేర్పులు కచ్చితంగా ఉంటాయి' అని అభ్యర్థుల జాబితా ప్రకటించిన రోజే కేసీఆర్ క్లియర్ కట్‌గా చెప్పేసారు. దీంతో తాజాగా వైరల్ అవుతున్న వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ వార్తల నేపథ్యంలో టికెట్ దక్కించుకున్నా.. కొందరు ఎమ్మెల్యేల్లో గుబులు మొదలైందట. అయితే సీక్రెట్ సర్వే వార్తలతో అధికారపార్టీ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయట. ఎప్పుడు ఎలాంటి ప్రకటన వస్తుందోనని టికెట్ దక్కించుకున్న నేతలు ఆందోళనలో పడ్డారు. టికెట్ వచ్చిన ఆనందం కూడా వారిలో లేదని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. మరోవైపు సీటు రాని బలమైన గులాబీ నేతలను తన ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి దిగారు. ఇప్పటికే చాలామంది నేతలు వారి టచ్‌లోకి కూడా వెళ్లినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇక దుబాయ్ లో ఉన్న మంత్రి కేటీఆర్ త్వరలోనే హైదరాబాద్ రానున్నారు. ఆయన వచ్చాక సీట్ల పంచాయతీ మళ్లీ ప్రారంభం కానుందని తెలుస్తోంది.

# 'జమిలి' ఇప్పుడొడిసే ముచ్చటేనా?



**దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై జరుగుతున్న చర్చ శుక్రవారం అనూహ్య మలుపు తీసుకుంది. ఈ 'ఒకే దేశం - ఒకే ఎన్నికల' నిర్వహణ సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పార్లమెంట్ ను అత్యవసరంగా ఈనెల 18 –-22 వరకు సమావేశపరుస్తోంది కేంద్రం. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు జరగొచ్చని ఊహాగానాలు వెలువడుతున్న తరుణంలో మోదీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. మరో మూడు నెలల్లో తెలంగాణతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలతో లోక్‌సభకు కూడా ఎన్నికలు జరపడం కోసం కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కేంద్రం నిర్ణయాన్ని ఇప్పటికే 'ఇండియా' కూటమిలోని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి.**

### మోదీ ప్రభుత్వం వడివడిగా అడుగులు

### పార్లమెంట్ అత్యవసర భేటీతో ప్రాధాన్యం

### మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీ ముందడుగు

### 'జమిలీ' కమిటీపై న్యాయశాఖ నోటిఫికేషన్ రిలీజ్

### తీవ్రంగా వ్యతిరేకిస్తున్న 'ఇండియా' పక్షాలు

### రాజకీయ ఏకాభిప్రాయ సాధ్యంపై అనుమానాలు

### 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాలి

### సవరణలకు పార్లమెంటు ఆమోద ముద్ర వేయాలి

### అంత ఈజీ కాదంటున్న రాజకీయ విశ్లేషకులు

**ప్రధాన అడ్డంకులు**

దేశంలో జమిలి ఎన్నికలన నిర్వహించాలంటే రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్రా ప్రభుత్వాల కాలపరిమితి కూడా ప్రధానమైనదేనని, వాటి మాటకు విలువ ఉంటుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. జమిలి కోసం వాటిని కుదించటాన్ని ఎన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంగీకరిస్తాయో లేదో చూడాలి. మరోవైపు రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు 2/3 మెజార్టీతో ఆమోదించాల్సి ఉంటుంది. దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీలు కూడా అమోదిస్తూ తీర్మానించాలి.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లక్ష్యాన్ని చేరేందుకు అనేక అడ్డంకులు

కేంద్ర ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానం' వైపు అడుగులు వేస్తుండంతో దేశవ్యాప్తంగా ఇప్పుడు జమిలి ఎన్నికల అంశంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు రాజకీయ పార్టీలన్నీ జమిలిపై దృష్టిసారించాయి. కొన్ని రాజకీయ పార్టీలు మరో అడుగు ముందుకేసి అంతర్గత కమిటీలు వేశాయి. మరోవైపు మోదీ ప్రభుత్వం లక్ష్యాన్ని చేరేందుకు చాలా సమస్యలు అధిగమించాల్సి ఉంటుందని పొలిటికల్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతంలో లా కమిషన్, పార్లమెంటు స్థాయీ సంఘం జమిలి ఎన్నికలకు మద్దతుగా రిపోర్టులు ఇచ్చినప్పటికీ ఇందులో ఆర్థిక, రాజకీయ, రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను అధిగమించాల్సిన అవసరం ఉంటుందని స్పష్టం చేశాయి. తొలుత రాజకీయ ఏకాభిప్రాయం సాధిస్తే మిగిలిన అడ్డంకులు అధిగమించడం సాధ్యమవుతుందన్న అభిప్రాయాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

**దూకుడుగా న్యాయశాఖ**

మరోవైపు జమిలి ఎన్నికల కమిటీపై న్యాయశాఖ దూకుడుగా పోతుంది. 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. కమిటీ తక్షణమే పని ప్రారంభించాలని న్యాయశాఖ ఆదేశించింది. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని మోదీ ప్రభుత్వం ఆదేశించింది.

**అనుకున్నంత సులభం కాదు**

జమిలి ఎన్నికలంటే దానికి చాలా కసరత్తు చేయాల్సి ఉంటుంది. పార్లమెంటుతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకూ ఎన్నికలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ రాష్ట్రాల అసెంబ్లీల అధికారిక గడువులు వేర్వేరుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలను నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువును పెంచడంతో పాటు మరికొన్నింటివి తగ్గించాల్సి ఉంటుంది. మరోవైపు లోక్‌సభ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా ఈ మార్పులు తప్పనిసరి చేయాలని నిపుణులు తెలిపారు. ఇవన్నీ అనుకున్నంత సులభం కాదని వారంటున్నారు. ఇందుకు రాజ్యాంగ పరంగా కొన్ని సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వీటన్నింటిని అధిగమించాలంటే దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు, మార్గదర్శకాలకుద్దేశించిన 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయటంతోపాటు... పలు కీలకమైన రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఆమోదముద్ర వేయాల్సి ఉంటుందని గుర్తుచేస్తున్నారు.

**1967 నుంచి చర్చలు**


దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించాలని 1967 నుంచి వాదనలు ఉన్నాయి. కానీ ఇప్పటి వరకూ సాధ్యం కాలేదు. నరేంద్ర మోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 2014 నుంచి జమిలి ఎన్నికలపై జోరుగా ప్రచారం అవుతున్నది. తరచూ ఎన్నికలు జరుగుతుండటం వల్ల దేశంపై ఆర్థిక భారం పడటంతో పాటు, పోలింగ్ సమయాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందనేది మోదీ ప్రభుత్వం వాదన. ఈ నెల 18 22 వరకూ అయిదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటన వచ్చిన మరుసటి రోజే జమిలి ఎన్నికల కోసం కమిటీ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**జమిలిపై గతంలో అధ్యయనాలు**

జమిలి ఎన్నికలపై గతంలో పలు కమిటీలు వేశారు. అవి సుదీర్ఘంగా అధ్యయనం చేసి నివేదికలను అందజేశాయి. జస్టిస్ బి.పి.జీవన్‌రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ 1999లో ఎన్నికల చట్టాల సంస్కరణలపై ఇచ్చిన 170వ నివేదికలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని చెప్పింది. 2015 డిసెంబర్‌లో న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయీసంఘం 79వ నివేదికలోనూ దీని గురించి తెలిపింది. 2017 నవంబర్‌లో అప్పటి నీతిఆయోగ్ సభ్యుడు, ఓఎస్డీ వివేక్ దేబరాయ్, కిశోర్ దేశాయ్‌లు జమిలి ఎన్నికలపై నీతిఆయోగ్ తరఫున అధ్యయనం చేసి నివేదికలు సమర్పించారు.

**ఈ రాజ్యాంగ సవరణలు కీలకం**

జమిలి ఎన్నికలు జరపాలంటే అధికరణం 83 (లోక్‌సభ, రాజ్యసభల కాలపరిమితికి సంబంధించింది), అధికరణం 83(2)11 (లోక్‌సభ ఐదేళ్ల గడువు కుదింపు), అధికరణం 172(1) (రాష్ట్రాల అసెంబ్లీల గడువు, అధికరణం 83(2) అత్యయిక సమయం , అధికరణం 172(1) రాష్ట్రాల అత్యయిక స్థితి మార్పు, అధికరణం 85(2)(బి) రాష్ట్రపతి లోక్‌సభ రద్దు అధికారాలు, అధికరణం 174(2) (బి) గవర్నర్‌రాష్ట్ర అసెంబ్లీల రద్దు అధికారం, అధికరణం 356 (రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన) లలో సవరణ చేయాల్సిన అవసరం ఉంటుందని రాజ్యాంగ నిపుణులు తెలిపారు. ఇందుకు కేంద్రం, రాష్ట్రాలు కలిసి నిర్ణయం తీసుకుంటేనే ఈ సవరణలు సాధ్యమయ్యే అవకాశం ఉందంటున్నారు. లేదంటే ఈ ప్రక్రియలకు చాలా సమయం పట్టడంతోపాటు కేంద్రంరాష్ట్రాల సంబంధాల్లో వివాదాలు తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయబడుతున్నారు.



## స్పీడ్ నియంత్రణ కొరకు భారీ గేట్స్ ఏర్పాటు చేయాలి

**- వంగూరి దామోదర్**

**నాగారం, విశాలభారతి:** సూర్యాపేట జనగాం రహదారిపై ఈటూరు , పనిగిరి స్టేజీల వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ అనేక ప్రాణాలు పోయాయని టెక్నో డిడ్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ అన్నారు . ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా వస్తూ రోడ్డు దాటుతున్నటువంటి ప్రజలకు ఢీకొనడంతో అనేక ప్రాణాలు పోతున్నాయని ఇటీవల జరిగిన ప్రమాదంలో ఈటురు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.పోలీసు వారు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పీడు నియంత్రణ కొరకు కావాల్సిన బారికేడ్స్ నీ స్పీడ్ లిమిట్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.సోమవారం నాగారం మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై ముత్తయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దిగుళ్ల నర్సయ్య,పెద్దపల్లి నరసింహ,బొట్టు సురేష్,రాంపల్లి రమేష్,దేవి సందీప్,యల లవ కుమార్,పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల,విశాలభారతి:**

చిట్యాల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.చిట్యాల మున్సిపాలిటీలో పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డులలో ఎమ్మెల్యే ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను గూర్చి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం 9వ వార్డులో రూ. 5.50 లక్షల రూపాయల వ్యయంతో బైరు చంద్రం ఇంటినుండి సిలివేరు మారయ్య ఇంటి వరకు ఓపెన్ డ్రైనేజీపై ప్రీకాస్ట్ స్లాబ్ లు అమర్చే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు అభివృద్ధిని మరిచి పరిపాలన చేశాయని,కెసిఆర్



నాయకత్వం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు నేడు ఓట్లు ఎలా అడుగుతారని ఎద్దేవా చేశారు. కుల మత భేదం లేకుండా రాజకీయాలకి అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగలను కమ్మేస్తున్న వేప చెట్లు తొలగించాలి

**మోతె,విశాలభారతి:** మోతె మండల కేంద్రం లోని ప్రధాన కూడలి లో ఉన్న క్యాట గిరి రెండవ లైన్ కు సంబంధించిన విద్యుత్ తీగలను వేప చెట్లు అలుముకొని ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిరంతరంగా రద్దీగా ఉండే ప్రాంతం కావడం తో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బయభ్రాంతులకు గురైతున్నరు తీగల పై వేప చెట్ల కొమ్మలు పడి ఉండటం తో అదే మార్గం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు విద్యార్థులు అతి సమీపం లో స్టేట్ బ్యాంక్ మరో పక్కన బ్యాంక్ సర్వీసు కేంద్రం ఉన్నదని అక్కడికి వచ్చి పోయే జనం ఆ తీగల వల్ల ప్రమాదం జరుగి ప్రాణ నష్టం తో పాటు అస్తి నష్టం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు విద్యుత్ అధికారులు నెల నెల బిల్లులు వసూలు చేయడం పై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై ఉండడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే చర్యలు చేపట్టి విద్యుత్ తీగల పై పడిన చెట్ల పొదలు తొలగించాలని కోరుతున్నారు.



## బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే

- **భక్తిభావంతో మానసిక ప్రశాంతత**
- **ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట,విశాల భారతి:** భక్తిభావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్న పేట పట్టణంలో సోమవారం కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) పండుగ సందర్భంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ఎంపీటీసీ గొరిగే నరసింహ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి జడ సంతోష్ రామిని రమేష్ తదితరులు పాల్గొన్నారు

**శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను**

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలి

**సూర్యాపేట (విశాల భారతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ కళాశాల ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలని సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ నుండి పాత బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ అమరావది వెంకట నరసయ్య శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ నిర్మాణం కోసం 82 ఎకరాలు ఇచ్చారని, ఈ కళాశాల 1971లో ప్రారంభమై ఇప్పటివరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కళాశాల స్థలంను ఇతర విద్యాసంస్థలకు వాడడం వలన భవిష్యత్తులో డిగ్రీ చదువుతున్నటువంటి విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఉన్నది అన్నారు. సూర్యాపేట నలుమూలల నుండి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ కళాశాలలో చదువు కోసం వస్తున్నారు. కావున తక్షణమే ప్రభుత్వం, జిల్లా మంత్రి చొరవ తీసుకొని ప్రస్తుతం ఎయిడెడ్ గా ఉన్న కళాశాలను ప్రభుత్వ కళాశాల గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, రాజు,మహేష్, బాలు, వేణు, ప్రశాంత్, సిద్ధు, మహేష్, వీరు, రజింత్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఎంపికలో రాజకీయ జోక్యం వద్దు

- **పేద ప్రజల ఐక్యవేదిక డిమాండ్.**
- **తాసిల్దా రికి వినతి పత్రం**

**భద్రాచలం, విశాల భారతి:** స్థానిక భద్రాచలం తాసిల్దార్ కి పేద ప్రజల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ మంజూరు కై వినతి పత్రం సమర్పించారు తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా పేద ప్రజల ఐక్యవేదిక కో ఆర్డినేటర్ అలవాల రాజా మాట్లాడుతూ మనుబోతుల చెరువులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను రాజకీయ పార్టీల జోక్యం లేకుండా నేరుగా నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని కోరారు భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్నప్పటికీ దేశంలోని పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, ఈ 75 సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సొంత ఇంటి నిర్మాణం కోసం అనేక ప్రత్యేక పథకాలు ప్రకటించినప్పటికీ లక్ష్యాలను అమలు చేయడం లో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తాము అని హామీ ఇచ్చిన ప్రభుత్వం పేద ప్రజల కి ఇల్లు నిర్మించి ఇవ్వడం లోనూ పథకాన్ని సమర్థ వంతంగా అమలు చేసే విషయంలోను విఫలం అయ్యారని, నిర్మాణం పూర్తయిన ఇళ్ల కేటాయిం పులలో అవకతవకలు నిర్మాణ నాణ్యత లోపాలలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వలన పథకం యొక్క అసలు లక్ష్యం దెబ్బతిన్నదని, రాజకీయ నాయకుల, దళారుల, మధ్యవర్తుల జోక్యం వలన నిజమైన అర్హులు ఇల్లు పొందలేకపోతున్నారని భద్రాచలంలోని మనుబోతుల చెర్వులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు ఎవరి జోక్యం లేకుండా నేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అలవాల రాజా పెరియార్, తెల్లం సమ్మక్క, మేకల లత, కొచ్చర్ల కుమారి, మిరియాల రమాదేవి, గద్దల కృష్ణవేణి, , కొప్పుల నాగమణి, గుండె సుహాసిని, కృష్ణవేణి, ఇల్లందుల హేమలత, మేరీ, సమత, రహ్మా,నిర్మలమ్మ,గట్టు కాంతారావు, హనుమంత్,బాబా, పెదబాబు, పద్మ, శిరీష తది తరులు పాల్గొన్నారు.



## ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**హైదరాబాద్, విశాలభారతి:** కందుకూరు మండలం జైతారంలో జరిగిన గ్రామదేవతల ఉత్సవాలల్లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని పోచమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య, ఎంపిపి మంద జ్యోతి పాండు, సర్పంచ్ సాధ మల్లారెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, వెంకటరెడ్డి, భూమిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, నర్సింహా, కే. బాలరాజు, రచ్చ లక్ష్మణ్, రాజమోనిరాజు, మధుసూదన్ రెడ్డి, వినోద్, నవీన్, అంజిరెడ్డి, విజయ్ గుప్తా, కిరణ్, తరుణ్, వంశీ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యేగా పోటీ చేస్తా అవకాశం ఇవ్వండి

- **గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేసిన రవీందర్**
- **నిత్యం ప్రజల్లో కేంద్రం పథకాల ప్రచారం**
- **ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు**

**చిట్యాల,విశాలభారతి:** బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ నియోజక వర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శేపూరి రవీందర్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి కార్యాలయ సెక్రెటరీ దాసరి మల్లేశం కి దరఖాస్తు ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పార్టీ నియమావలిని అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున పోరాటం చేస్తూ నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి జండా ఎగరడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు కూరెల్ల శ్రీను,పల్సా శ్రీను,నకరేకల్ ,కేతేపల్లి మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి,రాచకొండ గోపి బీజేపీ జిల్లా సీనియర్ సిటిజన్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్,మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ, కిసాన్ మోర్చ నియోజక వర్గ కన్వీనర్ జిట్టా కృష్ణ,భువనగిరి యాదాద్రి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, కోళ్ల స్వామి,పల్లె వెంకన్న, ప్రధాన కార్యదర్శి లు గంజి గోవర్ధన్,తరాల శ్రీనివాస్, మండల సహా ఇంఛార్జి లు చికీలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తుల్చి సాద్ మహారాజ్ వార్షికోత్సవంలో దేవేందర్ నాయక్

**దేవరకొండ,విశాలభారతి:** నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామంలో వెలసిన తుల్చి సాద్ మహారాజ్ ఆలయ రెండవ వార్షికోత్సవం లో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాని యాదవ్ లతో కలిసి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బిక్కు బావోజీ అతిథులను తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే బాలాజీ భక్తులు బర్మా స్వామి అత్యంత మహిమానవితులని గుర్తు చేశారు. వందలాది సంవత్సరాలుగా గిరిజనులు ప్రతి ఏటా ఈ పూజలు ఈ ప్రాంతంలో నిర్వహించుకోడం గొప్ప విషయమని కొనియాడారు. సుమారుగా ఆదిమ మానవుల సమూహం నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా ఆనవాయితిగా బాలాజీని కొలిచే ఈ ప్రాంతం అభివృద్ధి జరగవలసిన ఆస్కారం ఉందని అన్నారు. ప్రకృతి రమణీయతకు మారుపేరుగా పేరొందిన ఈ ప్రాంతం రానున్న రోజుల్లో పర్యాటక కేంద్రంగా గుర్తించబడి విశ్వవిఖ్యాతి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మహా యజ్ఞంలో తన వంతుగా ఆలయ మండప నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగు, బుగ్గతండా సర్పంచ్ పాప నాయక్, ఆలయ చైర్మన్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ తావుర్య నాయక్, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, ఇతర ఆలయ బాబోజిలు, గిరిజన పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.



## సేఫ్ గా ల్యాండ్ అయిన విక్రమ్

చంద్రయాన్3 విజయవంతంగా తన పని తాను చేసుకుంటూ వెళ్తోంది. ఈ మిషన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని సృష్టించింది. చంద్రుడి ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ మరోసారి సేఫ్ ల్యాండ్ అయింది. దాదాపు 40 సెం.మీ వరకు పైకి ఎగిరిన ల్యాండర్.. గతంలో ల్యాండ్ అయిన ప్రాంతానికి 3040 సెం.మీ దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. 'ఏ హోప్ ఎక్స్ పరిమెంట్' పేరుతో ఆదివారం విక్రమ్ ల్యాండర్ లో ఉన్న ఇంధనాన్ని శాస్త్రవేత్తలు మండించారు. ఈ ప్రక్రియ విజయవంతం అయిందని ఇస్రో ట్వీట్ చేసింది.చంద్రయాన్3 మిషన్ కోసం నిర్దేశించిన లక్ష్యాలను మించి విక్రమ్ ల్యాండర్ పనితీరును ప్రదర్శిస్తోంది. అది విజయవంతంగా హోప్ ఎక్స్పరిమెంట్ ను పూర్తి చేసిందని ఇస్రో ప్రకటించింది. మేము ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ల్యాండర్ తన ఇంజిన్లను మండించిందని ట్వీట్ చేసింది. అనుకున్న విధంగా 40 సెం.మీ. గాల్లోకి లేచి, 30 నుంచి 40 సెం.మీ దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. జాబిల్లిపై నమూనాలను భూమి మీదకు తీసుకురావడానికి, మానవ సహిత యాత్రల విషయంలో ఇది మనకు ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ ల్యాండింగ్ తర్వాత కూడా అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయి' అని ఇస్రో ట్వీట్ చేసింది. ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతూ చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన ల్యాండర్, రోవర్ తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసుకొని, విశ్రాంతికి సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా తొలుత రోవర్ ను నిద్రాణ స్థితిలోకి పంపేసినట్లు శనివారం రాత్రి ఇస్రో వెల్లడించింది. మళ్లీ ఈనెల 22న శివ్ శక్తి పాయింట్ వద్ద సూర్యోదయమవుతుందని, ఆ రోజున సూర్యకాంతిని అందుకునేలా రోవర్ ఫలకం ధృక్కోణాన్ని మార్చినట్లు తెలిపింది. దాని రిసీవర్ ను ఆన్ చేసినట్లు తెలిపింది. ఆ రోజు అది క్రియాశీలకం కాకుంటే.. చంద్రమండలంపై భారత రాయబారిగా ఉండిపోతుందని పేర్కొంది.

**ఇస్రోలో విషాదచాయలు**

అంతరిక్ష పరిశోధనలతో వరుస సక్సెస్ లతో దూకుడు మీదున్న ఇస్రోలో సోమవారం విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇస్రోలో విధులు నిర్వహిస్తున్న ఓ ప్రముఖ శాస్త్రవేత్త వలర్మతి (50) గుండెపోటుతో మరణించారు. ఆమె పేరు ఎవరికీ తెలియక పోయినా ఇస్రో చేపట్టే ప్రయోగానికి ముందు రాకెట్ లాంచింగ్ కౌంట్ డౌన్ ను గంభీరంగా వినిపించే గొంతు వలర్మతిదే. శ్రీహరి కోటలో జరిగే ప్రతీ ప్రయోగానికి 3..2..1 అంటూ కౌంట్ డౌన్ చెప్పే డాక్టర్ వలర్ మతి వాయిస్ ఇకపై వినిపించదు.

## లింగరాజు కుటుంబానికి అండగా పిల్లుట్ల రఘు

- **నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి రఘు సేవా కార్యక్రమాలు**
- **ఇప్పటి వరకు 5వేల చిలుకు కుటుంబాలకి ఆర్థిక సహాయం**



**హుజూర్ నగర్, విశాలభారతి:** ఆపద వచ్చిందంటే నేనున్నా నందు అభయమిస్తున్నాడు పిల్లుట్ల రఘు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మేల్ల చెరువు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న హుజూర్ నగర్ యువ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు ఓజో ఫౌండేషన్ సభ్యుల ద్వారా చేగుండి లింగరాజు కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం ఇప్పించడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మెల్ల చెరువు లోని దేవాలయాలకు , నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ పెళ్లిలకి, దశదిన కార్య క్రమాలకు రఘు ఆర్థిక సహాయం అందించాడని రాబోయే రోజుల్లో రఘు లాంటి యువ నాయకుడు ని గెలిపించుకుని మా సమస్యలు రఘు ద్వారా పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెల్ల చెరువు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టు నేత మల్లా రాజిరెడ్డి క్షేమం !

మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ సంగ్రామ్ మరణించారని వచ్చిన వార్తలను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తాజాగా మల్లా రాజిరెడ్డి, కాతా రామచంద్రారెడ్డి క్షేమంగానే ఉన్నారని, పార్టీతో టచ్ లోనే ఉన్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు వారు చనిపోయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులను, విప్లవ అభిమానులు, ప్రజలను గందరగోళ పరచాలన్న కుట్రలో భాగంగానే పోలీసులు ఈ కట్టుకథలను ప్రచారం చేశారని ఆరోపించారు. విప్లవ శిబిరంలో గందరగోళాన్ని, అవిశ్వాసాన్ని సృష్టించాలన్న ప్లాన్ ప్రకారమే చత్తీస్గఢ్, తెలంగాణ ఇంటెలిజన్స్ పోలీసులు సంయుక్తంగా ఈ ప్రచారం చేశారని అన్నారు. అయితే మల్లా రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆగస్టు 18న బయటపడింది. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జబ్బగుట్ట ఉసూరు బ్లాక్లోని దండకారణ్యంలో రాజిరెడ్డి విష జ్వరం బారిన పడ్డారని, ఆయనకు అడవిలోనే ప్రాథమిక చికిత్స చేసినా కోలుకోలేదని, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం సమీపంలోని పట్టణానికి తరలించే ప్రయత్నం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం విషమించి అటవీ ప్రాంతంలోనే ఆయన మృతి చెందినట్లు ప్రచారం సాగింది. అయితే ఆయన మృతిని మావోయిస్టు పార్టీ కూడా ధృవీకరించలేదు.



## పోలీసుల ముమ్మర తనిఖీలు

**విశాల భారతి, వాజేడు :** మావోయిస్టు కదలికల పై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు ములుగు జిల్లా వాజేడు మండలంలో రహదారులపై వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు కొప్పుసూరు గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించి అటువైపుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల చిరునామాలు సేకరించినట్లు సమాచారం అదేవిధంగా పేరూరు ఎస్సై రమేష్ ధర్మవరం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. అటువైపుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణికుల బ్యాగులను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. మావోయిస్టు కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్ రూరల్, విశాలభారతి :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రబాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో అండర్ డ్రైనేజీలు సిసి రోడ్లు పనులకు హెచ్ఎండిఏ నిధులు 1కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించారు. అంతకు ముందు ఉదయాన్నే విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలపై అభిప్రాయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్గ విభేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్ జిల్లా కమిటీ సభ్యులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, సర్పంచులు మునగాల ప్రభాకర్ రెడ్డి కొర్పునూరి సైదులు చౌట వేణుగోపాల్ గౌడ్ బచ్చ రామకృష్ణ చక్రం జంగయ్య నర్సింహా హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం వారోత్సవాలు

**గరిడేపల్లి, విశాల భారతి :** అంగన్వాడి కేంద్రం 2 పరిదిలో పోషణ మాసం సందర్భంగా పోషణ మహా కార్యక్రమం అంగన్వాడి టీచర్ అనిత ఆధ్వర్యంలో కెవికె హోమ్ సెన్స్ శాస్త్రవేత సుగంధి ఏర్పాటు చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో పోషణ మహ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు,మరియు కిషోర్ బాలికలు తీసుకోవలసిన ఆహారం గురించి హోమ్ సెన్స్ శాస్త్రవేత సుగంధి చెప్పారు. అంగన్వాడి టీచర్ అనిత పోషణ మాసం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి గర్భిణి స్త్రీలకు గుడ్లను, బాలామృతం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు,మరియు ఉమ్మ, దివ్య,శైలజ,నాగమణి,కావ్య,రావేప్ విద్యార్థినిలు శ్వేత,స్నేహ, అక్షిత,సింధుజ,హర్షిత, మధుమిత,రజత,నాజ్నీన్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరులకు గృహలక్ష్మి వర్తింపజేయాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాల్ రాజ్**




**భద్రాచలం, విశాల భారతి:** మాల మహానాడు భద్రాచలం డివిజన్ కమిటీ సమావేశం పట్టణంలోని ఏ ఎం సి కాలనీ నందు పుట్టి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం అవుతుందనుకుంటున్న తరుణంలో ప్రభుత్వ అధికారులు కొత్త మెలిక పెట్టి గృహలక్ష్మీ లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతర వర్గాల ప్రజలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల నిర్ణయం ప్రకారం 1970 సంవత్సరంకు ముందు నివసించే వారే అర్హులని విధానం సరైనది కాదని, ఆ తరువాత నుండి నివసిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎందుకు అర్హత లేకపోయిందో అర్థం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు అన్ని రకాల పథకాలు వర్తించినప్పుడు గృహ లక్ష్మి పథకం ఎందుకు వర్తించదని ఆయన ప్రశ్నించారు. 1970 తర్వాత వచ్చిన ప్రజలకు ఓటు హక్కు ఇతర పథకాలు అమలు అవుతున్న తరుణంలో సొంత స్థలం నుండి ఇల్లు నిర్మించుకుందామని పేద ప్రజల ఆశలపై అధికారులు నీళ్లు జల్లారని ఆయన మండిపడ్డారు. గృహలక్ష్మి పథకంకి మేము వర్తించినప్పుడు మా ఓటు మాత్రం రాజకీయ పార్టీలకు ఎందుకని ఆయన అన్నారు. తక్షణమే అధికారులు ఇటువంటి అనాలోచిత విధానాలను మానుకోనకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగువిధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, జయరాజు, యేసు, దశం బాబు, రామకృష్ణ, నరేష్, శ్యాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలి

**ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్**

నల్గొండ,విశాలభారతి: నల్గొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్ వద్ద స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఒక్కరోజు నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నిరాహారదీక్షకు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ఐదు మెన్ కమిటీ రిపోర్ట్ పరిశీలన జరిపి స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి అన్నారు జీవో ఎంఎస్ నెంబర్ 272 అమలుచేసి పోలీసుల అక్రమ రికవరీలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెడ్మిడ్గా అమ్మకుండా ప్రభుత్వం జీవో అమలు చేయాలని ప్రభుత్వం ఇతర కులాలకు వృత్తిదారులకు అందిస్తున్న విధంగా స్వర్ణకారులకు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలను కల్పించాలని కట్టెల శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విజయ్ హరిప్రసాద్ చేపూరి కిషన్ చేపూరి రాజు చేపూరి బ్రహ్మాచారి శివ తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

- పోటీల నిర్వహణలో సూర్యాపేటకు అగ్రస్థానం
- జిల్లా అధ్యక్షుడు గండూరు కృపాకర్

**సూర్యాపేట,విశాల భారతి :** జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్ పోటీలు ముగిశాయని గెలుపొందిన వారిని జాతీయ స్థాయికి పంపిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. స్థానిక పబ్లిక్ క్లబ్ లో జరిగిన అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ చెస్ పోటీలలో గెలుపొందిన వారిని గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగే సెలక్షన్లకు పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు. సూర్యాపేటలో చెస్ పోటీలను నిర్వహించి పట్టణం అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు.రెండు రోజులు నిర్వహించిన ఈ చెస్ పోటీలకు అన్ని జిల్లాల నుండి 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. గర్ల్స్ లో గాదె శరణ్య ప్రథమ స్థానం, నాచుర బేతి ద్వితీయ స్థానం, బి కీర్తిక తృతీయ స్థానం, ఎస్వి జైన్ చతుర్ధ స్థానం ,బాయ్స్ విభాగంలో ఉప్పల శ్రీరామ్ ప్రథమ స్థానం, బామిడి నిర్వాన్ ద్వితీయ స్థానం ,చల్లా సహర్ష తృతీయ స్థానం, ఎండి బాషిక్ విజయం సాధించారు. గెలుపొందిన వారిని షీల్డ్స్, సర్టిఫికెట్స్, మెమోటోస్, మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్ సంజయ్ కుమార్, జిల్లా కోశాధికారి వెంకట మురళి, జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, ఇ.సీ మెంబర్ కవిత, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ కారుల సమస్యలు పరిష్కరించాలి

**నల్లగొండ, విశాల భారతి :** స్వర్ణకార హక్కుల సాధనకై జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఒక్క రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత పిల్లి రామరాజు యాదవ్ పాల్గొని మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్లగొండ జిల్లా మరియు పట్టణ స్వర్ణకార సంఘాల నాయకులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

## ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకునే అవకాశం



**కోదాడ, విశాల భారతి:** ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలు తెలంగాణ ఓపెన్ సొసైటీ 2023 24 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గడువు ఈ నెల 21 వరకు పొడిగించినట్లు శ్రీ బాలాజీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ బానోతు బాలాజీ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర విద్యతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గర కావాలని అన్నారు. 202324 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు చదవడం రాయడం వస్తే పదవ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం ఉందని, ఇంటర్ ను ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పలు కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓపెన్ కోర్సుల ద్వారా అర్హతలను పెంచుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలకు శ్రీ బాలాజీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, సెల్ నెంబర్ 9912559988, 9948401228 ను సంప్రదించాలని కోరారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై పి.వెంకట్ రెడ్డి**

**గరిడేపల్లి, విశాల భారతి :** సైబర్ నేరాలు,సోషల్ మీడియా ప్రకటనల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్సై పి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో ప్రధానమంత్రి డిజిటల్ సాక్షరత అభియాన్ సర్టిఫికెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడంతా డిజిటల్ యుగం నడుస్తుందని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లిటరసీ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.యువత అత్యధికంగా సోషల్ మీడియాకు,సెల్ ఫోన్ కు బానిసై సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, అనవసరపు సెల్ ఫోన్ వినియోగం,అనధికార వెబ్సైట్లను ఉపయోగించడం వల్ల మన డాటా హ్యాకర్ల చేతుల్లోకి వెళ్తుందన్నారు.ఈ కాలంలో ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉందని, సామాన్యులకు సైతం స్మార్ట్ ఫోన్లు కనీస అవసరాలయ్యాయి అన్నారు. బ్యాంకు ఖాతాలు ఫోన్ కు అనుసంధానం కావడంతో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయని,అంతే వేగంగా సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. మొబైల్లో ఆటలు ఆడే సందర్భంలో వివిధ రకాల సైట్లలో మనకు అవసరమైన వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయని వచ్చే ప్రకటన పట్ల ఆకర్షితులై వెంటనే లింకులపై క్లిక్ చేస్తున్నారని, దీంతో సైబర్ నేరగాలి రెచ్చిపోతున్నారని, బ్యాంక్ అకౌంట్లో డబ్బు సైబర్ నేరగాళ్ళకి చేరుతుందని,దీని నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా సొమ్మును తిరిగి పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఆడపిల్లలకు ఏదైనా అసభ్యకరమైన మెసేజ్ లు, ఇబ్బందులు, కలిగితే షీ టీమ్ లను గాని,స్థానిక పోలీస్ స్టేషన్లో గాని వెంటనే సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ సుధాకర్, ఉపాధ్యాయులు ఎన్ రాము, విఎల్ఈ జగదీష్,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, విశాలభారతి : కట్టంగూరు మండలం ఇస్మాయిల్ పల్లి గ్రామంలో జరిగిన బానోత్ ధర్మానాయక్ కుమారుడి జన్మదిన వేడుకలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు సతీసమేతంగా పాల్గొని చిన్నారికి కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

## ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే 'కందాల'



**పాలేరు, విశాల భారతి :** తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామం బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు వెంకటేశ్వర్లు నాయనమ్మ పోలేపొంగు కాటమ్మ ఇటీవల కాలంలో మరణించారు. విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న , మండల పార్టీ కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, చంద్రు తండా సర్పంచ్ బోడ మంచ నాయక్, చిర్ర లెనిన్, మహంకాళి సత్యనారాయణ, మేడ వెంకన్న, పోగుల జానకి రాములు, కుక్క వెంకన్న గౌడ్, పిడియాల రామయ్య, పోలేపొంగు రాధాకృష్ణ, ప్రసాదు, రామ్మూర్తి, సురేష్, గుగ్గిళ్ళ లక్ష్మీనారాయణ, గంట వీరభద్రం, గంట వీరయ్య, కొర్లపాటి ప్రభాకర్, అర్తిమల లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి కుమారి, అమరావతి, సీమ ఈరమ్మ పాల్గొన్నారు.



## సామాన్య వ్యక్తిని గొప్పవాడిగా చేయగలిగే శక్తి చదువుకే ఉంది

**పాలేరు, విశాల భారతి :** సామాన్యుల పిల్లల్ని కూడా గొప్ప వాడిగా చేయగలిగే శక్తి ఒక చదువుకే ఉందని పాలేరు టి పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం సామాన్యులైన తిమ్మిడి వెంకన్న సుభద్ర కుమారుడు తిమ్మిరి నాగరాజు ఓయూ యూనివర్సిటీలో పి హెచ్ డి పట్టా పొందినందుకు గాను వారి కుటుంబన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.


**ఆర్థిక సహాయం అందజేత**

బచ్చోడు గ్రామనికి చెందిన జిల్లా రాంబాబు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించారు**

బచ్చోడు పెద్ద తండా కు చెందిన విద్యార్థి సంఘ నాయకులు గుగులోత్ సురేష్ భూమిక వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు, టి పాలెం మండల నాయకులు ఉన్నాం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో నటరాజ్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



**ధర్పల్లి, విశాల భారతి:** గతంలో ధర్పల్లి ఎంపీడీవోగా పనిచేసి ప్రస్తుతం జక్రాన్ పల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నటరాజన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ వద్దకు ఎఐబిఎస్ఎస్ (AIBSS) జిల్లా అధ్యక్షులు రామవత ్మోహన్ నాయక్, జిల్లా బంజారా నాయకులు, బంగారు సాయిలు ఆధ్వర్యంలో ధర్పల్లి మండలానికి చెందినటువంటి బంజారా మహిళపై అఘాయిత్యానికి పాల్పడినటువంటి ప్రస్తుతం జక్రాన్ పల్లి ఎంపీడీవో నటరాజన ్వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని బంజారా నాయకుల ఆధ్వర్యంలో కోరడం జరిగింది. అనంతరం ఎంపీడీవో నటరాజన్ పై క్రిమినల్ కేసు నమోదు అయిన కారణంగా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన 'వేముల'



**చిట్యాల, విశాలభారతి :** చిట్యాల పట్టణంలోని 8వ వార్డు చెందిన కుక్కల మోహన్ సోదరుడు కిరణ్ అనారోగ్యంతో చనిపోయారు. సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం కిరణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని అధైర్య పడవద్దని మీ పిల్లలను చదివించే బాధ్యత నేనే తీసుకుంటానని ఉన్నత చదువులకు కావలసిన ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల పూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపిటిసి శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ లింగారెడ్డి ,బట్టు ఐలేష్, బెల్లం ప్రవీణ్,జిట్ట శేఖర్,జిట్టా సైదులు,జిట్ట భిక్షం,ఎస్కే అక్రమ్,బొమ్మగొని విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో బిజెపి అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలి

**బెల్లంపల్లి నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించిన హాన్స్ రాజ్**

**బెల్లంపల్లి విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలో తేవడానికి, దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి అందరూ కలిసి పని చేయాలనీ ఉద్బోధించారు. బెల్లంపల్లి నియోజక వర్గం ఇంఛార్జి కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నియోజక వర్గం ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజితో పాటు బిజెపి నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. బి.సి కమిషన్ ఛైర్మన్ కు ఘన స్వాగతం వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ ఛైర్మన్ హాన్స్ రాజ్ గంగారాం ఆహిర్ ను స్థానిక పంచముఖి హనుమాన్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై బిజెపి నియోజక వర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ దేవరాయలు, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, జాయింట్ కన్వీనర్ రాజూ లాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## గరిడేపల్లి గ్రంథాలయ నిర్మాణానికి కృషి

**గరిడేపల్లి, విశాల భారతి :** సోమవారం హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిని గరిడేపల్లి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ గరిడేపల్లి గ్రంథాలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడియం స్వప్న వెంకటరెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ నూకల రామ్ రెడ్డి,సూది రెడ్డి నర్సిరెడ్డి జానకి రాములు ,పగిళ్ల వినోద్,బండ్ల గోపాల్,మచ్చ నాగార్జున, మామిడి కరుణాకర్, కూరగాయల రాకేష్, కుక్కునూరి నాగేశ్వర్ సైదులు,చింతల చెరువు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం, అభివృద్ధి పనులు ప్రారంభం

**విశాల భారతి, అడ్డగూడూరు :** అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, రూ.33 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం, రూ. 10 లక్షల రూపాయలతో ఎస్సి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ BRS పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాలు అంజయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ చిర్రగూడూరు సర్పంచ్ మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అడ్డగూడూరుమండలం వివిధ గ్రామాల నుంచి వచ్చిన మండల పార్టీ నాయకులుబిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం స్థాయిలో గల పెద్ద, చిన్న, మధ్య తరహా అనే తేడా తారతమ్యం లేకుండా అన్నీ పత్రికా మిత్రులు, మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అన్నీ పార్టీల రాజకీయ నాయకులు అందరూ బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేసారు. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో 27 పారిశ్రామిక కంపెనీలు, ఆటోమొబైల్ కారిడార్ నియోజకవర్గంకు రాబోతున్నాయని, దాదాపు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా శ్రీనివాస్, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, డీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుశ్నపల్లి తిరుపతి, డీజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కుశ్నపల్లి సతీష్, వెంకటస్వామి, బుంగ సురేందర్, డీజేఎఫ్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు ఎనగందుల దత్తు, నరేష్, శంభోది శ్రీను, శ్రీనివాస్, వంశీ, మోసెస్ కిరణ్, రాజేష్, రవి, రాజేష్, ప్రకాష్, తిరుపతి, లక్ష్మణ్, రమేష్, ఫిరోజ్, యూసఫ్, శాంతి భూషణ్, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## వల్మీడిలో వైభవం..
# సీతారాముల విగ్రహ ప్రతిష్టాపనోత్సవం..

- ఆలయ పున ప్రారంభించిన చిన్న జీయర్ స్వామి
- పాల్గొన్న మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ పలువురు ఎమ్మెల్యేలు





**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మీడి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములచే సీతారామాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్టాపన దేవాలయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిదండి చిన్న జీయార్ స్వామి రాష్ట్ర మంత్రులు టి.హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ లు హాజరయ్యారు. వారిని అత్యంత వైభవంగా అర్చకుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణ కుంభంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆహ్వానించారు. ముందుగా త్రిదండి చిన్న జీయార్ స్వామి కొత్తగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వేదమంత్రోచ్చరణల నడుమ సీతారాముల విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఇతర విగ్రహాలను ఆలయ గోపురం పై కలశాన్ని చిన్నజీయర్ స్వామి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రంలో భక్తి భావం తో కెసిఆర్ తలపెట్టిన యజ్ఞాలతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు, వాల్మీడీ మహా పుణ్యక్షేత్రం అని ఇక్కడ సీతా రామచంద్ర స్వామి ఈ గుట్టపై వనవాసం చేశారని పక్కనే ఉన్న మునులకుంట పై మునులు తపస్సు చేశారని అన్నారు మునులగుట్ట పై వేద పాఠశాల శ్రీమన్నారాయణ విగ్రహం మునీశ్వరుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు, మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ" రాష్ట్రం లో పురాతన దేవాలయాల అభివృద్ధి తో పాటుగ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు అత్యంత నిధులు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. దేవాలయాలలో మౌలిక వసతుల కల్పన భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన కృషి చేస్తోందన్నారు. దేవాలయాల నిర్మాణమే కాకుండా జీర్ణదశలో ఉన్నా దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద ఇప్పటికే ఏడూ వేల దేవాలయాలకు నిధులు చెల్లిస్తున్నామన్నారు. గతంలో ధూపదీపాల కింద ఆరు వేల ఉండేదని దానిని 10 వేలకు పెంచారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలయాల నిర్మాణం చేస్తూ ప్రజల్లో భక్తిభావాన్ని పెంచుతున్నారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పదేండ్లలో రాష్ట్రంలో ఎటువంటి కరువు కాటకాలు రాలేదని ఆ దేవుడి ఆశీస్సులు కృప రాష్ట్రం , రాష్ట్ర ప్రజల పై ఉందన్నారు. వాల్మీడీ గుట్టను యాదగిరిగుట్ట లాగా అభివృద్ధి చేస్తామని ముణుల గుట్ట పై రామానుజ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చిన్న జీయార్ స్వామి కోరగా ముణుల గుట్ట పై నిర్మాణం చేపట్టి సీతారామచంద్ర స్వామి కొండ నుంచి ముణులు గుట్టను కలుపుతూ కేబుల్ బ్రిడ్జి వేలాడే వంతెన నిర్మాణం చేపడతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి అభివృద్ధి పథం లో దూసుకుపోతోందని పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా దేశ స్థాయిలో అనేక అవార్డ్స్ తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని అత్యధిక అవార్డులు తెచ్చుకున్న మంత్రిత్వశాఖ ఆయనదని పేర్కొన్నారు.

మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ"పాలకుర్తి బమ్మెర వల్మిడి ని ఒక పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో కెసిఆర్ ను అడగంగానే 160 కోట్లు ఇచ్చారని అన్నారు పాలకుర్తిని ఇంకా చాలా అభివృద్ధి చేసే వరకు వదిలిపెట్టనని అన్నారు కేసీఆర్ ను వల్మిడి పుణ్యక్షేత్రం కు త్వరలోనే తీసుకువస్తా అన్నారు,

ప్రతిష్ఠాపన కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు.

కాగా,జిల్లా పౌర సంబంధాల శాఖ అధ్వర్యంలో ఇదే ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

**రూ.160 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

వల్మీడి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్ట తరువాత నేరుగా మంత్రులు పాలకుర్తి మండల కేంద్రానికి చేరుకొని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి నేరుగా పాల్కురికి సోమనాథుడు స్మృతి వనం కళ్యాణ మండపం హరిత హోటల్ గిరిజన భవన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు, జడ్పి ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కోడూరు కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఛైర్మన్ రామచంద్రయ్య శర్మ, కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్, స్థానిక ప్రజా ప్రతినిధులు పూజారులు రుత్వికులు వేద పండితులు గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఆది, సోమవారాల్లో కురిసిన భారీ వర్షాలకు వరద పోటెత్తింది. ఆర్మూర్ పట్టణంలోని ప్రధాన జాతీయ రహదారిపై పిస మలన్న గుడి ఏరియాలో భారీగా నిలిచిన వరద ప్రాంతాల్లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆర్మూర్ ఎమ్మెల్యే, పియూసి ఛైర్మెన్ నిజామాబాద్ బారస పార్టీ అధ్యక్షులు అశన్న జీవన్ రెడ్డి పరిశీలించారు. భారీ వర్షాలతో ప్రధాన జాతీయ రహదారిపై నిలిచిన వరద నీరును త్వరితగతంగా క్లియర్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్, రోడ్డు భవనాల శాఖ అధికారులకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## కాండం తెగులు చీడపీడలు సోకి సోయపంటకు నష్టం

**ఆర్మూర్, విశాల భారతి:** జూలైలో భారీ వర్షాలు కురవడంతో సోయా పంటను రైతులు సాగు చేశారు. ఆగస్టు నెలలో తీవ్రమైన ఎండలు కొట్టడంతో సోయా పంటలో పల్లాకు తెగులు కాండం కుళ్ళు తెగులు, చీడపీడలు ఎక్కువయ్యాయి. దీనివలన సోయా పంటలు దిగుబడులు తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి జోష్ణ తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పురుగు మందులు పిచికారి చేసిన తగినంత ఫలితం ఉండదని తెలిపారు. కాండం ఈగ నివారణకు కోరంట నిప్రోల్, లాంబ్డా సైహలో త్రిన్ 0.4 కలిపి లీటర్ నీటిలో పిచికారి చేయాలి. గుడ్ల నుండి వెలువడిన లార్వాలు కాండంలోనికి చేరి తినడం వలన మొక్కలు నాశనం అవుతాయి. నివారణ కోసం దయాఫెన్తురాన్ 1.25 మి.లి, నిమ్ ఆయిల్ 5 మి.లి లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. కాండం కుళ్ళు తెగుళ్లు, వేరు కుళ్ళు తెగుళ్లు నివరణ కోసం కాపర్ అక్సిక్లోరైడ్ 3గ్రామ్ లేదా ట్రైపాక్సి స్ట్రోబిన్, టేబుకొనజల్ 0.4గ్రామ్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.




## స్వర్ణకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సమ్మెకు కొయ్యల ఏమాజి మద్దతు**

**మంచిర్యాల, విశాల భారతి:** స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, చేతి వృతులను రక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి బిజెపి నియోజక వర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. స్వర్ణకారుల సమస్యలు పరిష్కారం కోసం మంచిర్యాలలో చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షకు ఏమాజి మద్దతు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు ఆవిర్భవించాక చేతి వృత్తులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అనేక మంది ఉపాధి కోల్పోయి గత ఆరు నెలల్లో 15 మంది కార్మికులు చనిపోయారని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నవీన్, శ్రావణ్ కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## 'అడవికి ఆదివాసులను దూరం చేశారు'

**విశాల భారతి, వాజేడు :** గుట్టల పై ఉన్న పెనుగొలు ఆదివాసులను క్రిందకు దింపే వరకు హామీల మీద హామీలు ఇచ్చి.. దిగాక ఆదివాసుల గోడు పాటించుకున్న నాధుడే లేడని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావుద్ అన్నారు. సోమవారం పెనుగొలు కాలనీ సమస్యలపై ప్రదర్శన చేసి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం దావుద్ మాట్లాడుతూ 2007లో పెనుగొల్ వాసులను గుట్టదింపలానే ఆలోచనతో హామీల మీద హామీలు ఇచ్చి గుట్ట దింపాక ఎలా బ్రతుకూతున్నారు అని చుసిన నాధుడు లేడని పక్క ఇల్లు, భూమికి భూమి, అన్ని సౌకర్యాలు కల్పిస్తాం అని ప్రగల్బాలు పలికిన కలెక్టర్ స్థాయి అధికారులే హామీలను గాలికి వదిలేసారు అని ఇది సరైంది కాదని వారు మాట్లాడుతూన్నారు, శరవంతమైన భూములు వదులుకొని వస్తే ఇక్కడ కూలీ పనులకు పోతున్నారు అని తెలంగాణ రాష్ట్రలో ఆదివాసుల గోడు ఇలా ఉందని వారు మాట్లాడుతూ అన్నారు.. అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రం తహసీల్దార్ కార్యాలయం లో అందించటం జరిగింది. సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉదృతం చేస్తాం అని వారు మాట్లాడుతూ అన్నారు.. ఈ కార్యక్రమం లో నాయకులు గుగ్గిళ్ళ దేవయ్య, జజ్జరీ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ పై అవగాహన

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టి సాస్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు హెచ్ఐవి అవగాహన మరియు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు స్కిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరాములు కే భాను కుమార్ నాగరాజు స్రవంతి అనిత పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 95% హెచ్ఐవి పరీక్షలు చేయించుకున్న వారికి స్థితి కండిషన్స్ తెలియాలని తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ శాఖ ఆదేశాలకు మేరకు స్కిడ్ సంస్థ హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలు యువతీ యువకులు మహిళలు స్వచ్ఛందంగా వచ్చ చెవి స్థితిగతులు తెలుసుకోవాలని అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి జడ్పీటీసీ సహాయం

**ఆమనగల్లు, విశాల భారతి:** మాడుగుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ బాధితుని వైద్య ఖర్చు నిమిత్తం సోమవారం రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అఖిల్, తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ రాథోడ్ కామెల కుమారస్వామి, కడారి జంగయ్య, పోలే రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.





## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్సై బాల్ రామ్ నాయక్**

**ఆమనగల్లు, విశాల భారతి :** జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాల్ రామ్ నాయక్ అన్నారు. ఈ సెప్టెంబర్ 9వ తేదిన ఆమనగల్లు కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకోనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, భూ తగాద కేసులు, యాక్సిడెంట్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని ఎస్సై బాల్ రామ్ నాయక్ స్పష్టం చేశారు.

# సాయుధ పోరాట వారోత్సవాలను సక్సెస్ చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు**



**మోతె, విశాల భారతి :** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తామనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో భూస్వాములకు, దొరలకు, రజాకార్లకువ్యతిరేకంగాకమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారనిఅన్నారు. కమ్యూనిస్టుల ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిపంచి,4000 గ్రామాలనువెట్టి చాకిరి నుండి విముక్తికల్పించిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలపై వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలనునిర్వహించాలని కేంద్ర కమిటీనిర్ణయించిందన్నారు .

దేశంలో రోజురోజుకు పేదలసంఖ్య, దరిద్రం పెరుగుతుందన్నారు. గతంలో దేశంలో 124మంది కోటీశ్వరులు ఉంటే ప్రస్తుతం 145కు సంఖ్య పెరుగుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో కోటి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం మూలంగా రైతులు, వ్యవసాయకార్మికులు,వృత్తి దారులపై తీవ్ర ప్రభావంపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరల వ్యతిరేకంగా కలిసిచ్చే శక్తులతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా ఉన్న చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. హర్యానా రాష్ట్రంలో హిందూ, ముస్లింల మధ్యన, మణిపూర్ లో నాగా, కుకీల మధ్యన, కాశ్మీర్ ఫైల్స్ పేరుతో సినిమా, కేరళ స్టోరీతో సినిమా, రజాకార్ ఫైల్స్ పేరుతో తెలంగాణలోసినిమా తీసి చరిత్రను మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసి, మతోన్మాదం మూఢనమ్మకాలు కుల, మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. తెలంగాణ గడ్డమీద బిజెపి పార్టీని దాని భావాజాలాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలను కట్టడి చేయడం కమ్యూనిస్టుల ద్వారా నేసాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంకలిసి ఐక్యంగాపోటీ చేస్తామన్నారు. అనంతరం సిపిఎం పార్టీ నూతన గ్రామ కార్యదర్శిగా దోసపాటి పెద్ద శీనునుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం గ్రామ నాయకులు దోసపాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శిములుకూరి గోపాల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులుగుంట గాని యేసు, చర్లపల్లి మల్లయ్య,సిపిఎం గ్రామ కార్యదర్శిజిల్లపల్లి నాగయ్య, పార్టీ సభ్యులుగురజాల నాగయ్య,అందెం వెంకటమ్మ,గురజాల వెంకన్న,మేకల పుష్ప, దోసపాటి పెద్ద శీను, గురజాల సోమయ్య,తురక నాగమ్మ, గురజాల చిన్న వెంకన్న, దోసపాటి చిన్న శీను,గురజాల ఎల్లయ్య,బక్కయ్యతదితరులు పాల్గొన్నారు.



## నోటరీ లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు

**బాల్కొండ, విశాల భారతి:** నోటరీ లేకుండా దళితులకు కులం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం దళిత ఐక్య సంఘటన సభ్యులు తహశీల్దార్ వెంకట రమణకు, డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. దానికి తహశీల్దార్ సానుకూలంగా స్పందించి నోటరీ లేకుండా మీ సేవలో సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. నోటరీకీ బాధితులు ఇద్దరు గవర్నమెంట్ ఆఫీసర్ల సంతకం వారి ఐడి కార్డుతో కూడిన వాంగ్మూలం పత్రం, లేదా గతంలో ధ్రువీకరించిన కులం సర్టిఫికెట్, కుల సంఘం పెద్ద మనుషులు సంతకం చేసిన రుజువు పత్రంతో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సర్టిఫికెట్ మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన అధ్యక్షుడు గడాల ప్రసాద్, ఉపాధ్యక్షులు రవీందర్, శ్రీనివాస్, సభ్యులు అనంతరావ్, జె.జె నర్సయ్య, సాగర్, రతన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం

**జీఎన్స్ విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ గౌడ్**



**నడిగూడెం, విశాలభారతి :** నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన కలకొండ గోపాల స్వామి తండ్రి వెంకన్న అనే వ్యక్తి బ్రతుకు దెరువు కోసం హైదరాబాదులో ఉంటు బైక్ ప్రమాదానికి గురై ఇటీవల చనిపోయారు.విషయం తెలుసుకొని జిఎన్సి విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన వెన్నంటి ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వారి వెంట ఫౌండేషన్ ఇన్చార్జి నందిగామ రామారావు సభ్యులు పోలంపల్లి నరసింహారావు గ్రామస్తులు కలకొండ సాల్మన్ , ఉప్పలయ్య, యేసు, రాజు, నవీన్ జొన్నలగడ్డ వీర గోవిందు, నాగేశ్వరరావు ,కనకం నాగరాజు రాజు, ఉపేందర్ రాము, పరమయ్య, మొలుగూరి వెంకన్న పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

**కోదాడ, విశాల భారతి :** కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ వాసులు భూక్య కోట్య నాయక్ కుమారుడు గోపీనాథ్ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ. నూతన వధూవరులు కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. కౌన్సిలర్ బానోతు రమణా నాయక్, ధరావత్ స్వామి నాయక్, మామిడి రామారావు, కుమరకుంట్ల బిక్షం, కరుణాకర్ , బర్మవత్ వాసు పాల్గొన్నారు.



## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరానికి విశేష స్పందన

**ఉచిత డ్రైవింగ్ లైసెన్సుకు క్యూ**

**ఆమనగల్లు, విశాల భారతి :** తలకొండపల్లి పట్టణంలో సోమవారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరానికి యువత క్యూ కట్టారు. ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తూ 18సంవత్సరాలు వారు డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రచారం నిర్వహించడంతో యువత నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఈ క్యాంపును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని యువతని ప్రోత్సహించేందుకు వారికి ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ లు ఇప్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు పెద్ద గ్రామ పంచాయతీలలో ఈ క్యాంపులని యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తారని తెలిపారు. నెల రోజుల పాటు నియోజకవర్గంలో ఈ డ్రైవ్ నిర్వహిస్తామని, అర్హులందరూ అవసరమైన జిరాక్స్ కాపీలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, మాజీ తలకొండపల్లి మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గౌరిపల్లీ సర్పంచ్ నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పర్విందర్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఆరీఫ్, జనరల్ సెక్రెటరీ గోపి నాయక్, యూత్ అధ్యక్షులు సాయినాథ్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, శివరాజ్ గౌడ్, వెంకటేష్, రామ్ లక్ష్మణ్ లతో పాటు యాదగిరి, భరత్ రెడ్డి, యాదయ్య, విజయ కుమార్,శివ, లక్ష్మణ్ నాయక్, బాలు నాయక్, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాల భారతి :** చిట్యాల పట్టణంలోని విజిఎస్ గార్డెన్ లో చిట్యాల మండలం లోని నేరడ గ్రామానికి చెందిన పెండోట బ్రహ్మ చారి కుమారుడు పెండోట నరేష్ నందిని ల రిసెప్షన్ కి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, ఉప్పల్ రెడ్డి, ఎంపిడిఓ లాజర్, ఎంపివో పద్మ, టిఏ లు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. స్వర్ణకార సంఘం సమస్యల సాధనకై రాష్ట్ర పిలుపు మేరకు భీమ్‌గల్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు మంచిర్యాల రమేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన మాకు రాష్ట్రం ఏర్పడినా ఇంకా అన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పోరేట్ తరహాలో జ్యువలరీ షోరూంలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కుల వృత్తులనే నమ్ముకొని, వృత్తిపైనే ఆధారపడిన స్వర్ణకారుల కుటుంబాలకు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడి సుమారు 15 కుటుంబాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు. జీ.ఓ.యం.ఎస్. నెం.272ను పటిష్టంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుతున్న వేదింపులను అరికట్టాలని కోరారు. స్వర్ణవృత్తి చేస్తూ అకాల మరణం పాలైన, స్వర్ణకారులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేసియా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా పెన్షన్, భీమా సౌకర్యాలు ఇస్తుందో మాకు కూడా ఇవ్వాలని కోరారు. అలాగే స్వర్ణకారులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీపాద గోపి, ప్రధాన కార్యదర్శి సుంకం నర్సయ్య, కోశాధికారి చలవేరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అమరవాజి నరేందర్, సలహా దారులు మంచిర్యాల్, రవీందర్, ఎగుల గోవర్ధన్, ఎంఎల్ స్వామి, రాగి వెంకయ్య, కందకుర్తి మోహన్, న్యాయ సలహాదారులు రాజేందర్, స్వర్ణకార సంఘ నాయకులు స్వర్ణకారులు పాల్గొన్నారు.



## ఘనంగా సంగప్ప జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవడే సంగాప్ప జన్మదిన వేడుకలో వేద పండితులు మోహన్ జోషి మంత్రాలు చదివి ఆశీర్వదించగా.. బిజెపి కార్యకర్తలు, వివిధ గ్రామ నాయకులు ఘనంగా కేక్ కట్ చేయించారు. రజినీకాంత్, సంజీవ్, మాణిక్, సాయిరాం, రాజు గౌడ్ పాల్గొన్నారు.



## వివేకానంద కాలనీలో 'పల్లె ప్రగతి '

**మణుగూరు, విశాల భారతి :** 'పల్లె ప్రగతి' కార్యక్రమంలో భాగంగా సోమవారం మణుగూరు మండలం, వివేకానంద కాలనీ గ్రామంలో పల్లె ప్రగతి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి సభ్యులు పోశం నరసింహారావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మన ఎమ్మెల్యే రేగా కాంతారావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వివరించాల్సిన అవసరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా మనందరిపై ఉందని అన్నారు, బీఆర్ఎస్ పార్టీని స్థానిక నాయకులు బలోపేతం చేస్తూ, ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలందరికీ అందే విధంగా చూడాలన్నారు, మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే పినపాక నియోజకవర్గంలో మళ్లీ గెలిచేది కాంతారావు అని ఇందులో ఎటువంటి సందేహం లేదని భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంభంపాటి శ్రీను, బుద్ధుల ప్రసాద్, కట్ట రాజ్ కుమార్, స్థానిక వార్డు మెంబర్ ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మద్దుల్ ఆలయ నూతన నీళ్ల ట్యాంక్ కు విరాళాల సేకరణ



**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం మద్దుల్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయనికి నూతన నీళ్ల ట్యాంక్ కోసం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాగయ్యేల్ల గంగారెడ్డి మాట్లాడుతూ.. ఎంతో మహిమగల దేవుడు ప్రఖ్యాతిగాంచిన శ్రీ మద్దుల్ నరసింహస్వామి ఆలయానికి నూతన నీటి ట్యాంకును కట్టడానికి సహకరించిన కోటగిరి విజయశేఖర్ రూ.30,116, తాళ్ల నవీన్ రూ.10,116, సుంచ బాల్ రెడ్డి రూ.8116 విరాళాలు ఇచ్చారు. అలాగే స్వామిభక్తులు ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం చేయగలరని దేవుని కృపకు పాత్రులు కాగలరని, విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగయ్యేల్ల గంగారెడ్డి, ఉపాధ్యక్షులు కచ్చకయల బాలు, క్యాషియర్ మంచికంటి ప్రశాంత్, సెక్రటేరి మచ్చ నారాయణ, సభ్యులు మంచికంటి ప్రశాంత్, నాగమోల గంగారెడ్డి, ఒడేటి కిషన్, దాసరి గంగారాజ్యం, పాలెం మల్లయ్య, మిట్టపల్లి రాజ్ కుమార్, వామన్, అంకం నర్సయ్య, కంచరి జగదీష్, ఎ.రాజు, నాగపురం గంగాధర్, పాల్ది గంగాదాస్, కుమ్మరి దంసయోగి, ఎజ్జ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గోలి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు



**ఆమనగల్లు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గా నియమించబడిన గోళి శ్రీనివాస్ రెడ్డికి ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్ నివాసంలో కలిసి శాలువాతో సన్మానం చేసి, పూల బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దొడ్డి పరమేష్, శంకర్ కొండ ఉప సర్పంచ్ ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణ, రాములు, తిరుపతి, బాబు, కృష్ణ, విజేందర్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



**కోదాడ విశాల భారతి :** చిలుకూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన కలకొండ సైదులు అకాల మృతి చెందడంతో ,దహన ఖర్చులకు బీఎస్పీ కోదాడ నియోజక వర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీను మాట్లాడుతూ బిఎస్పి పార్టీ ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందని ఎవరికీ ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామని అన్నారు. కలకొండ సైదులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణ యాదవ్, కోదాడ మండల అధ్యక్షులు మేరె యల్లారావ్, కొండాపురం గ్రామ వాసులు గద్దల వీరబాబు, వెంకటేష్, మహేష్, రాంబాబు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ గా చండూర్

**మునుగోడు, విశాల భారతి :** నల్గొండ జిల్లామునుగోడు నియోజకవర్గంలోని చండూరు ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా చండూరు బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం చండూరు నాంపల్లి, మర్రిగూడెం, మునుగోడు, గట్టుప్పల్ మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశారు. దీనికి గాను ఐదు మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుగొమ్మలు

**ఎమ్మెల్యే కిషోర్ కుమార్**

**శాలిగౌరారం, విశాలభారతి :** బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శాలిగౌరారం ఎంపీపీ సలహాదారుడు గంట శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగ యాదగిరి, ఈసం లింగయ్య, ఈసం లింగస్వామి, దుర్గా , పనకబండ్ల సైదులు, దొడ్డి రణదీప్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గాదరి కిశోర్ కుమార సమక్షంలో బీఆర్ఎస పార్టీలోకి చేరారు. చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే కిషోర్ కుమార్ మాట్లాడుతు నాయకులు, కార్యకర్తలు సమన్వయము తో పనిచేస్తున్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.



# జయశంకర్ నగర్ లో హెల్త్ క్యాంప్

**మణుగూరు, విశాల భారతి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలో గల గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలోని జయ శంకర్ నగర్ గ్రామంలో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జ్వర పీడితుల నుంచి రక్త పరీక్షలు చేసి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ గృహ సందర్శన చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛమైన నీటి లోన దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉందని ఇంట్లో గల పాత టైర్ లు , రోల్స్, ఇంకుడు గుంతలు, కొబ్బరి బొండాలు వంటి వాటిలో లార్వా పెరుగుతున్నధని వాటిని తొలగించాలని లేనిచో మలేరియా, డెంగీ జ్వరాలు వస్తాయని, వారు సూచించారు. అదేవిధంగా కంటైనర్స్ లోని లార్వా ను గుర్తించి తొలగించారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ , జానకి, రాంప్రసాద్, ప్రభావతి, రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**తహసీల్దార్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన ఉద్యోగులు**

**అశ్వాపురం, విశాల భారతి :** సెప్టెంబర్ 11వ తేదీ నుండి అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్లు తెలియజేస్తూ సమ్మె నోటీసును, అశ్వాపురం మండలం తహసీల్దార్ ఆఫీసులో ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘ నాయకులు సోమవారం సమ్మె నోటీసును కార్యాలయంలో తహసిల్దార్ రమాదేవికి అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరం శ్రీలత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు మొండి చేయి చూపించిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ తో జరిగిన చర్చల్లో కొన్ని నిర్దేష్టమైన హామీలు ఇచ్చారని అన్నారు. 48 సంవత్సరాల నుండి ఐసీడీఎస్ లో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ.1 లక్ష,ఆయాకు రూ. 50వేలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల వారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు, జీతాలు పెరుగుతాయని, ఆశించిన అంగన్వాడీలకు పిఆర్సి వల్ల ఒరిగేది ఏమీ లేదని కనీస వేతనం రూ.26వేలు ప్రభుత్వం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, తదితర డిమాండ్లతో సెప్టెంబర్ 11 నుండి తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హంసవేణి, సాహితీ, రమాదేవి, విజయలక్ష్మి, రాయల భారతి, కళావతి, సుశీల, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# మల్లయ్య యాదవ్ గెలుపు ఖాయం

**నడిగూడెం,విశాలభారతి :** కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రెండోసారి గెలుపును ఆపడం ఎవరి వల్ల కాదని ఓయూ బి ఆర్ ఎస్ వి నాయకులు కేశబోయిన మురళీ కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిని రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత కొంత మంది అగ్రవర్ణాలకు చెందిన నాయకులు అడ్డుకుంటున్నారని అది వారి వల్ల కాదని తెలిపారు. అగ్రవర్ణాల నాయకులకు కొంత మంది కావాలని వంత పాడుతున్నారని తెలిపారు. ఒక బహుజన బిడ్డగా పూర్తి స్థాయిలో నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి పేదవాడి ఆకలి తెలిసిన వ్యక్తికి అడ్డు పడటం తగదన్నారు. కొంత మంది నాయకులు కావాలని ఆడంబరాలు చేస్తున్నారే తప్ప వాళ్లని ఎవరు పట్టించుకోవడం లేదన్న సంగతి తెలుసుకోవడం మంచిదన్నారు. నియోజకవర్గ ప్రజలు మల్లన్న మళ్లీ గెలవాలని కోరుకుంటున్నారని తెలిపారు. కేవలం ప్యాకేజీల కోసం మాత్రమే ప్యాకేజి నాయకులు లాబింగ్ చేస్తున్నారని వారికి కొంతమంది వత్తాసు పలుకుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విలేకరుల సమావేశంలో వారితో పాటు బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు మేకల వీరేశం , ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేష్, బి ఆర్ ఎస్ వి నాయకులు పందిటి నవీన్ , సందీప్ , ఫయాజ్ , నమృత్ లు పాల్గొన్నారు.

# ప్రత్యేక విజన్ తోనే తెలంగాణ అద్భుత ప్రగతి

- పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- సీసీ రోడ్ల ప్రారంభం, పలువురికి పరామర్శ



**అశ్వాపురం, విశాల భారతి :** పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పర్యటనలో భాగంగా సోమవారం నాడు అశ్వాపురం మండలంలో పర్యటించారు. అశ్వాపురం, మొండికుంట, నెల్లిపాక, ఆనందపురం గ్రామ పంచాయతీలలో పర్యటించి,ఎస్. డి .ఎఫ్ నిధులతో సుమారు 1 కోటి 20 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన 24 సీసీ రోడ్లను, ప్రారంభించారు, మరియు తురుమల గూడెం గ్రామపంచాయతీలో సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు.ఆనందపురం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఆరుగురు లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గొర్రెలు పంపిణీ చేశారు అదే, గ్రామానికి చెందిన వల్లపు గోపి ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రత్యేక విజన్ తోనే తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని , ప్రతిపక్షాలు ఏమి చేయలేక తికమక పడుతున్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు అన్నారు పల్లెలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంది అన్నారు, గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేరాఫ్ గా నిలిచింది అన్నారు, గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతున్నది అన్నారు.



# ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని సన్మానించిన ఆలూర్ వికలాంగులు

**ఆర్మూర్, విశాల భారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల వికలాంగులకు పింఛన్ 4016 రూపాయలు పెంచి మరింత ప్రోత్సహించినందున ఆలూర్ మండల కేంద్రంలో గుండేడి పురుషోత్తం ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని సన్మానించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మర్కంటి మల్లేష్, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీబీఎం కెనాల్ ను కబ్జా చేసిన పీఎస్సార్

- స్కూల్ మేనేజ్మెంట్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ఆప్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు



**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బృందావన్ రెస్టారెంట్ నుండి శ్రీనివాస్ గార్డెన్ వెనక బాగన పిఎస్ఆర్ స్కూల్ పక్కనుండే వెళ్తున్న డిబిఎం 59వ కెనాల్ పై గత వారం శనివారం రోజున కెనాల్ కబ్జాకు గురవుతుందని దీనిపై తక్షణమే విచారణ జరిపించాలని ఇరిగేషన్ అధికారులకు కంప్లైంట్ చేశాం. ఈ సందర్భంగా సోమవారం రోజున ఏఈఈ శ్రీనివాసరావు వారి బృందం కాలువను సందర్శించి కాలువకు ఇరువైపులా కొలతలు కొలిచి కాలువకు కుడి భాగాన 44 ఫీట్లు వాస్తవంగా ఉండాలని కానీ కాలువకు సెంటర్ పాయింట్ నుండి 21 ఫీట్లు వదిలేసి ఇంకో 23 ఫీట్లు ప్రభుత్వ కెనాల్ భూమిలో కంచ తిప్పుకొని పీఎస్ఆర్ స్కూల్ యాజమాన్యం కబ్జా చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తొర్రూరు మండల అధ్యక్షుడు సంచూ సంతోష్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు అధికారులు మాట్లాడగా కేనాలి భూమిలో కంచతిప్పిన వారు ఏడు రోజులలో సంజాయిషీ ఇచ్చి కంచెలను తొలగించాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. ఈ సందర్భంగా సుంచు సంతోష్ మరియు సురేష్ బాబులు మాట్లాడుతూ కెనాల్ భూమిని కబ్జా చేసిన పిఎస్ఆర్ పాఠశాలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇరిగేషన్ అధికారులు భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే కంచెలను తొలగించాలని లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు ఆందోళనలు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ కెనాల్ భూమిలోనే పి.ఎస్.ఆర్ పాఠశాల ప్రవేశద్వారం కూడా ఉందని అన్నారు.ఈ కబ్జాపై ఎంత పెద్ద వారి హస్తమున్న ఉపేక్షించేది లేదని, ఎవరు ఎన్ని బెదిరింపులకు గురి చేసిన ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికే కొంతమంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని వారు అన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు



**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రి లో కిడ్నీ డయాలసిస్ మెషీన్ పాత కాంట్రాక్టు పూర్తి అవ్వడంతో డిసిడిసి హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కొత్త మెషిన్స్ ని అందించారు. ఈ కొత్త మెషిన్ ని ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో అర్ ఏం ఓ డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో కిడ్నీ డయాలసిస్ సేవలు. అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ డిసిడిసి సీనియర్ ఆపరేషనల్ మేనేజర్ భాస్కర్, ఆపరేషనల్ రీజినల్ మేనేజర్ మహేష్ , సెంటర్ మేనేజర్ అనూష యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టెట్ పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

**మహబూబాబాద్, విశాల భారతి :** సెప్టెంబర్ 15వ తేదీన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రం నిర్వహించే టెట్ 2023 పరీక్షల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ పరీక్షల సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు. జిల్లాలోని 2 డివిజన్లైన తొర్రుర్, మహబూబాబాద్ లలో పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.ఈ నెల 15వ తేదీన నిర్వహించే టెట్ పరీక్ష లో పేపర్1, పేపర్ 2 ఉంటాయన్నారు. మొదటి పేపర్ ఉదయం 9:30 గంటల నుండి మధ్యహన్నాం 12గంటల వరకు జరుగనున్నదని, 17 పరీక్షా కేంద్రాలలో 3845 మంది పరీక్ష వ్రాయ నున్నట్లు తెలిపారు. మధ్యహన్నాం జరిగే పేపర్2 పరీక్ష 2.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 15 పరీక్షా కేంద్రాలలో 3242 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. మొత్తంగా 7087మంది టెట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓ అలివేలు, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్టీఓ వెంకన్న,తొర్రుర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, విద్యుత్ శాఖ డి.ఈ. సునీత దేవి, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగంటి రాములు మృతి పార్టీకి తీరని లోటు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- రాములు మృతదేహానికి ఘన నివాళి

**నల్గొండ, విశాల భారతి :** బీజేపీ సీనియర్ నాయకుడు ఓరుగంటి రాములు ఈ నెల 2వ తేదీన నల్లగొండలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే. ఆయన కూతురు విదేశాల్లో ఉండడంతో ఆమె రాక కోసం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రి మార్చరీలో భద్రపరిచి ఆయన అంత్యక్రియలు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకుడైన ఓరుగంటి రాములు మృతదేహాన్ని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి సోమవారం నల్గొండకు వచ్చి పార్టీ కార్యాలయంలో ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ఓ సీనియర్ నాయకుడిని కోల్పోయిందని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కౌన్సిలర్ గా పని చేయడంతో పాటు పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ ఆదేశాల మేరకు పోరాటం సాగించి జైలు జీవితం కూడా గడిపారని గుర్తు చేశారు. నల్లగొండ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో బిజెపి బలపడుతున్న తీరును గమనించి నలగొండ జిల్లాలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు కంకణబద్ధుడై పని చేశారని రోడ్డు ప్రమాదంలో ఆయన అకాల మరణం బాధించిందన్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర నాయకులు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, చింతా సాంబమూర్తి, జిల్లా ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ రావు, గోలి మధుసూదన్ రెడ్డి, బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు ,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి దిశలో అడుగులు వేస్తున్న గర్రెపల్లి గ్రామం



**సుల్తానాబాద్, విశాల భారతి :** మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటామని సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో రహదారి విస్తరణ పనులకు అధికారులు ప్రజా ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. రెండు కోట్ల వ్యయంతో డబల్ రోడ్డు పనులు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్ గౌడ్ తో కలిసి ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలాజీ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో మండలంలో అనేక రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందని, గర్రెపల్లి గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు వీరఘోని సుజాత రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ మధు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్చందర్రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, తదితరులు ఉన్నారు.



# పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**సూర్యాపేట, విశాల భారతి :** సెప్టెంబరు 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ఎంఆర్ పిఎస్ , ఎంఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా ఇంఛార్జ్ సూరిగంటి అంజయ్య మాది కోరారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత ఇవ్వాలనే డిమాండ్ తో ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లు పెట్టేలా కేంద్రంపై వత్తిడి తేవాలని మరియు బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఎంఆర్ పిఎస్ , ఎంఎస్ పి నాయకులు సోమవారం నాడు బిఆర్ ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు ను కలిసి విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ ల వర్గీకరణ బిల్లును తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని, చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్, ఎంఎస్ పి నాయకులు చింతలపాటి చిన శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, ఎర్ర వెంకటస్వామి, ములకలపల్లి రవి, పుట్టల మల్లేష్, పిడమర్తి శంకర్, దాసరి వెంకన్న, బొజ్జ వెంకన్న, బోడ శ్రీరాములు, మారెపల్లి సావిత్రి,సతీష్, జానకి రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్
# మిస్ శెట్టి .. మిస్టర్ పోలిశెట్టి



నవీన్ పొలిశెట్టి, అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు. పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ నెల 7వ తేదీన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'నాలుగు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ మీడియాతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా హీరో నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ట్రైలర్ రిలీజ్ చేసిన తర్వాత ఆ ట్రైలర్ ను ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్న తీరు చూస్తుంటే మాకు కాన్ఫిడెన్స్ పెరిగింది. మేము సినిమాలో చెప్పబోతున్న పాయింట్ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని అనిపించింది. కృష్ణాష్టమి రోజు మా మూవీ రిలీజ్ అవుతుంది, కృష్ణుడు ఎలా అల్లరి చేస్తాడో, ఈ సినిమా కూడా అంతే అల్లరిగా ఉంటుంది. రీసెంట్ గా నేను మా సినిమా ప్రమోషన్ కోసం చేసిన స్టాండప్ టూర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 6 నుంచి యూఎస్ టూర్ కు వెళ్తున్నాం. అక్కడి వివిధ స్టేట్స్ లో ప్రేక్షకుల్ని కలవబోతున్నా అన్నారు.




# సెప్టెంబర్ 28న రూల్స్ రంజన్

'రాజా వారు రాణి గారు', 'ఎస్ఆర్ కళ్యాణ మండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'రూల్స్ రంజన్' కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూడు పాటలకి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. పాటలకు వస్తున్న అద్భుతమైన స్పందనతో ఎంతో సంతోషంగా ఉన్న నిర్మాతలు తాజాగా చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడుతూ.. "నా గత చిత్రం 'ఆక్సిజన్'ని మంచి సందేశాత్మకంగా చేశాను. ఆ సినిమాకి థియేటర్లలో ఆశించిన ఆదరణ లభించలేదు కానీ.. ఓటీటీలలో, టీవీల్లో చూసి ఎందరో ఫోన్లు చేసి అభినందించారు. అప్పుడు ప్రేక్షకులకు ఓ మంచి వినోదాత్మక చిత్రం అందించాలని నిర్ణయించుకున్నాను. అలా చేసిందే ఈ 'రూల్స్ రంజన్'. మీ ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి థియేటర్లకు వెళ్లి ఆనందించదగ్గ చిత్రమిది. ఈ సినిమాని మేము సొంతంగా నిర్మించాలి అనుకున్నాం. అనుకోకుండా ఈ కథ నా స్నేహితులు దివ్యాంగ్, మురళికి వినిపించడం.. వారు పట్టుబట్టి సినిమా నిర్మిస్తామని ముందుకు రావడం జరిగిపోయాయి" అన్నారు.



## పెదకాపు1 సెప్టెంబర్ 29న
# థియేట్రికల్ రిలీజ్



సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల ప్రస్తుతం న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ పెదకాపు 1ని రూపొందిస్తున్నారు. 'అఖండ' లాంటి మాసీవ్ బ్లాక్ బస్టర్ ని అందించిన ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో విరాట్ కర్ణ హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రగతి శ్రీవాస్తవ హీరోయిన్. పెదకాపు 1ని సెప్టెంబర్ 29న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ఈరోజు అనౌన్స్ చేశారు. దసరా పండుగ సందర్భంగా భారీ పోటీ వుండటంతో ఇది పర్ఫెక్ట్ డేట్. అలాగే సోమవారం గాంధీ జయంతి సెలవు సినిమాకి అడ్వాంటేజ్ గా వుంటుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విరాట్ యాక్షన్ ప్యాక్డ్ లుక్‌లో కనిపించాడు. ఈ పోస్టర్ యాక్షన్ సీక్వెన్స్‌లో హీరో, మిగతావారు చేతిలో ఆయుధాలతో కనిపించారు. ఇంతకుముందు విడుదల చేసిన టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రానున్న రోజుల్లో ప్రమోషన్స్ మరింత ముమ్మరం చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. పెదకాపు 1 అణచివేత, ఘర్షణల నేపథ్యంలో రూపొందిన చిత్రం. టీజర్‌లో హీరో క్యారెక్టర్ ఆర్క్ ఒక సామాన్యుడి నుండి ఇద్దరు శక్తివంతమైన వ్యక్తులకు వ్యతిరేకంగా అతను చేసే పోరాటం వరకు అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

# సౌతిండియాలో పారితోషికంలో నం-1

కథానాయిక? విజయ్ సేతుపతి, దీపికా పదుకొణెలతో కలిసి షారుఖ్ ఖాన్ - నయన్ జంట ఎలాంటి ట్రీటివ్వబోతోందో చూడాలన్న ఆసక్తి అభిమానుల్లో ఉంది ప్రాజెక్ట్ కె లో నటిస్తున్నందుకు దీపిక పదుకొనే సుమారు 20కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందని అయితే 11కోట్ల పారితోషికానికి కమిటైందని కథనాలొచ్చాయి. జాతీయ ఉత్తమ నటి అవార్డ్ గ్రహీత ఆలియా భట్ ఒక్కో సినిమాకి 8 కోట్ల పారితోషికం అందుకుంటోందని ఇటీవల 10కోట్లకు పెంచేసిందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈ భామలిద్దరూ బాలీవుడ్ కథానాయికలు. సౌతిండియాలో ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకునే వేరొక కథానాయిక ఉన్నారా? అంటే... ఇప్పుడు ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. తాను నటించే సినిమాలకు సుమారు 6 కోట్ల మేర పారితోషికం అందుకుంటున్న నయనతార ఇప్పుడు పారితోషికం అమాంతం పెంచేశారు. అది కూడా పాన్ ఇండియా సినిమా జవాన్ కోసం ఏకంగా 11 కోట్లు అందుకుందని ప్రచారమవుతోంది. కింగ్ ఖాన్ షారూఖ్ కి చెందిన రెడ్ చిల్లీస్ సంస్థ ఈ మొత్తాన్ని నయన్ కు చెల్లించిందని తెలుస్తోంది. ఈ విలక్షణత సినిమాలో ఆమె పాత్రపై అభిమానుల్లో క్యూరియాసిటీని పెంచింది. అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రం 300 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందింది. ఇంతకీ సౌత్ ఇండియా లేడీ సూపర్‌స్టార్ జవాన్ కోసం ఎంత రెమ్యునరేషన్ తీసుకుంది? అన్న ప్రశ్నకు.. సియాసత్ కథనం ప్రకారం.. నయన్ 11 కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ అందుకున్నారని తెలుస్తోంది. 2022 నాటికి నయనతార ఒక సినిమాలో తన పాత్ర కోసం రూ. 10 కోట్లు వసూలు చేసిందని ప్రచారం ఉంది. ఇప్పుడు మరో కోటి పెంచి వసూలు చేసింది. జవాన్ కో-స్టార్ నయనతారపై షారూఖ్ ఖాన్ ఇటీవల ప్రచార వేదికపై ప్రశంసలు కురిపించారు. జవాన్ స్టార్ క్యాస్ట్ లో 'వండర్‌ఫుల్ యాక్టర్' అని నయన్ పిలుపందుకుంది. విజయ్ సేతుపతి, దీపికా పదుకొణెలతో కలిసి షారుఖ్ ఖాన్ - నయన్ జంట ఎలాంటి ట్రీటివ్వబోతోందో చూడాలన్న ఆసక్తి అభిమానుల్లో ఉంది. ప్రియురాలి కోసం అభిమాని ఉచిత టిక్కెట్ అడగడంతో షారూఖ్ అభిమాని ఒకరు నెటిజనుల్లో హాట్ టాపిక్ గా మారారు. అభిమాని అలా టికెట్ అడగడానికి కారణం నయన్ తో ఖాన్ రొమాన్స్ ఆ రేంజులో ఉందని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. 11 కోట్ల పారితోషికం అందుకుంటున్న తొలి కథానాయికగా ఇప్పుడు నయన్ రికార్డులు సృష్టించిందని చెప్పాలి. సౌతిండియాలోనే ఆమె నంబర్ 1 హీరోయిన్ అని నిరూపణ అయింది.

# శశివదనే నుంచి లిరికల్ సాంగ్



"నా దిల్లే నీ వల్లే... టూరింగు టాకీసులా మారెనే... అని కుర్రాడు తన ప్రేయసి తన మనసులోని ప్రేమను పాట రూపంలో చెప్పేస్తున్నాడు. ఇంతకీ అబ్బాయి, అమ్మాయి మధ్య ఎందు ప్రేమ పుట్టింది. వారి ప్రేమ మజిలీ ఏంటి? అనేది తెలుసుకోవాలంటే 'శశివదనే' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ హీరో హీరోయిన్ గా నటించారు. 'డీజే పిల్లా..' పాటకు కిట్టు విస్సాప్రగడ సాహిత్యాన్ని అందించగా వైషాగ్ పాటను పాడారు. శరవణ వాసుదేవన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సోమవారం ఈ సినిమా నుంచి 'డీజే పిల్లా..' పాటను విడుదల చేశారు. గౌరి నాయుడు సమర్పణలో ఎ.జి.ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్ పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో అందమైన ప్రేమకథగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా... చిత్ర నిర్మాతలు అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ "మా 'శశివదనే' సినిమా విడుదలకు సన్నద్ధమవుతుంది. హార్ట్ టచింగ్ లవ్ కాన్సెప్ట్ తో సినిమా తెరకెక్కింది. మంచి లవ్ మూవీ వచ్చి చాలా రోజులవుతుందని అందరూ అనుకుంటున్నారు. వారి కోరిక ఈ సినిమాతో తీరుతుందని అనుకుంటున్నాను. మా మీరో రక్షిత్, హీరోయిన్ కోమలి ప్రసాద్ సినిమాలో అలా ఒదిగిపోయారంతే. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటిస్తాం" అన్నారు.

# హాట్ హాట్ గా వాణికపూర్



బాలీవుడ్ లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటి వాణి కపూర్. ఈ బ్యూటీ శుద్ధ్ దేశీ రొమాన్స్ సినిమాతో బాలీవుడ్ లోకి కథానాయికగా అడుగుపెట్టింది. మోడలింగ్ రంగం నుంచి హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుకుంది. తరువాత తెలుగులో నానికి జోడీగా ఆహా కళ్యాణం అనే సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే సినిమా డిజాస్టర్ అయ్యింది. మళ్ళీ బాలీవుడ్ లోనే రెండేళ్ల గ్యాప్ తర్వాత బేఫికర్ అనే సినిమా చేసింది. చివరిగా ఈ బ్యూటీ రణబీర్ కపూర్ కి జోడీగా షంషేరా సినిమాలో కథానాయికగా కనిపించింది. అయితే ఈ చిత్రం డిజాస్టర్ కావడంతో వాణికపూర్ కి పెద్దగా గుర్తింపు రాలేదు. సినిమా ఇండస్ట్రీలో నటిగా అవకాశాలు తక్కువగా ఉన్న కూడా వాణికపూర్ చేతిలో చాలా ఎండార్స్మెంట్స్ ఉండటం విశేషం. పలు వాణిజ్యప్రకటనలలో ఈ అమ్మడు కనిపిస్తూ సందడి చేస్తోంది. పలు కమర్షియల్ ఉత్పత్తులకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటుంది. అలాగే మోడలింగ్ లో కూడా రాణిస్తోంది. ఇక సోషల్ మీడియా యుగంలో హీరోయిన్స్ గా ఇన్ స్టాగ్రామ్ షోకేస్ వేదికగా మారింది. రెగ్యులర్ గా బ్యూటీస్ తమ అందాలని కెమెరాలలో బంధించి హాట్ ఫోటో షూట్ లని ఇన్ స్టాగ్రామ్ లో తమ అభిమానులతో పంచుకుంటారు. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతూ ఉంటాయి. లక్షల్లో వచ్చే లైక్స్ తో హీరోయిన్స్ కి కూడా లక్షల్లో ఆదాయం వస్తూ ఉంటుంది. వాణికపూర్ కి కూడా ఇన్ స్టాగ్రామ్ లో 7 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ స్కర్ట్ లో థైస్ అందాలు కనిపించే విధంగా అదిరిపోయే భంగిమతో షేర్ చేసిన ఫోటో ఇప్పుడు వైరల్ అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.